నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | మే 06, 2024 | www.navatelangana.com

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజా పాలన

నవతెలంగాణ-రాయపర్తి

పదేండ్ల నిరంకుశ పాలనలో విసిగి వేసారి పోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ప్రజాపాలన అందుతుందని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి అన్నారు. ఆదివారం నియోజకవర్గం ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మోరిపిరాల, ఆర్అండ్ఆర్ కాలనీ, పన్యానాయక్ తండా, కిష్టపురం, వాంకుడొత్‌తండా, పోతిరెడ్డిపల్లి, ఉకల్, పెర్కవేడు గ్రామాల్లో పార్లమెంటు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం గడిలా పాలన



చేపడితే బీజేపీ ప్రభుత్వం నియంత పాలన కొనసాగిస్తోంది అన్నారు. రేవంత్‌రెడ్డి పాలనలో పేదలకు ఇళ్లు, మంచి చదువులు, పథకాల అమలులో రాజీపడే సమస్యే లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం దొరలపాలెంలో కొనసాగిందని గొప్పలు చెప్పడమే తప్ప అభివృద్ధి ఎక్కడ కనిపించలేదు అన్నారు. ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకుడు, కార్యకర్త కలిసికట్టుగా పనిచేసే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి ప్రతి ఒక్కరి చైతన్యం చేసి కాంగ్రెస్ పార్టీ ఓటు వేసే విధంగా కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు అమ్య నాయక్, మండల అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, మండల నాయకులు మాచర్ల ప్రభాకర్, గోవర్ధన్ రెడ్డి, నర్సిరెడ్డి, భాస్కర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



కావ్య గెలుపునకు జోరుగా ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం ఆదివారం ఆయా గ్రామాల్లో నాయకులు, కార్యకర్తలు కలిసి జోరుగా ప్రచారం నిర్వహించారు. మండలంలోని రావూరులో మండల నాయకుడు బండి సతీష్,సికేతండాలో మాలోతు బావుసింగ్, గోరుగుట్ట తండా పరిధిలో బానోతు భాస్కర్ నాయక్, పర్వతగిరి మండల కేంద్రంలో సీనియర్ నాయకుడు చలపతిరావు ఆధ్వర్యంలో,చౌటపల్లిలో గడ్డం జనార్ధన్, అన్నారం షరీఫ్‌లో ఒగ్గు దర్గయ్య,కిరణ్,భాస్కర్,కొంకపాకలో యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొక్కల ప్రమోద్ అలాగే నారాయణ పురం,కల్లెడ,బూరుగుమల్లలో ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ పథకాల అమలు గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.

మతతత్వ బీజేపీ ని మట్టి కరిపించాలి

మతాల మధ్య విద్వేషాలు పెంచి రాజకీయంగా లబ్ది పొందాలని చూస్తున్న బీజేపీ పార్టీ ని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మట్టికరిపించి ప్రజాస్వామ్య పాలన అందించే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం మండలంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి విస్తత ప్రచారం చేశారు.కార్యక్రమములో ఆయా గ్రామాల అధ్యక్షులు గొడుగు రమేష్, ముదురుకోళ్ల రమేష్, రాంచంద్రు, బావుసింగ్, సైలాబ్, పాషా, పార్టీ కార్యకర్తలు,రాజబాబు, అఖిల్, నజీర్,గొల్లపెల్లి కుమార్, రమేష్,యాకయ్య, దర్గయ్య, వినయ్,శ్రీనివాస్,ఎల్లగౌడ్ మామిండ్లపెల్లి రాజు, బొట్ల వెంకన్న శ్రీను, సుధాకర్ పాల్గొన్నారు.



కవితను అధిక మెజార్టీతో గెలిపించాలి

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు వచ్చిన గాలి ఒక విషపు గాలి అని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి విమర్శించారు. మహబూబాబాద్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవిత విజయాన్ని కాంక్షిస్తూ ఆదివారం మండల పరిధిలోని జల్లి గ్రామంలో మాజీ ఎంపీపీ జక్కా అశోక్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, ఎమ్మెల్యే మాధవరెడ్డి లెక్క సొంత మండలానికి ఐదేళ్లకొకసారి వచ్చే టోన్ని కాదని. పిలిస్తే ఐదు రోజుల ఒక్కసారి వచ్చే నాయకుడి అని అన్నారు. ఈ మండలానికి సాగునీరు లేదు. రూ. 10 కోట్ల వ్యయంతో గీసుకొండ దగ్గర డిపిఎం 40 కెనాల్ దగ్గర క్రాస్ రెగ్యులేటర్ కట్టించి నీళ్లు మళ్లించిన ఘనత నాదే అన్నారు. ఎమ్మెల్యే ఐరన్ లెగ్గు పడగానే నియోజకవర్గం లోని చెరువులన్నీ నెర్రెలు పట్టిపోయాయని ఎద్దువ చేశారు. టిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన దొంగలు నీకు నీ పార్టీ కార్యకర్తలకు వాళ్ల ద్వారా తగిన గుణపాఠం తప్పదు బిడ్డ అని హెచ్చరించారు. కింద పంటలు ఎండిపోయిన రైతులను కలిసే ధైర్యం లేదు, పైన ముఖ్యమంత్రి ని కలిసే దమ్ము ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అరిచేతిలో వైకుంఠం చూపెట్టిందో దాన్ని నమ్మి ప్రజలు మోసపోయారని అన్నారు. ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం తుల బంగారం బాకీ ఉందన్నారు. ఇంట్లో ఎందరు ఉంటే అందరికీ అత్త కోడళ్ళు ఇద్దరికీ పెన్షన్ ఇస్తానని చెప్పి జనవరి నెల పెన్షన్లను ప్రభుత్వ ఎగ్గొట్టిందని ఓట్లు అడిగేందుకు వచ్చే ఆ పార్టీ నేతలను నిలదీయాలన్నారు. కార్యక్రమంలో జడ్పిటిసి పత్తి నాయక్, మండల పార్టీ కన్వీనర్, పిఎసిఎస్ చైర్మన్ మురహరి రవి, ఎంపీటీసీలు, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

నిద్రమత్తులో బిల్డింగ్‌పై నుండి పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని వరంగల్ రోడ్డులో అశ్విని బిర్యాని పాయింట్‌లో పని చేస్తున్న దాసరి కుమార్(41) బిల్డింగ్‌పై నుండి నిద్ర మత్తులో జారిపడి మతి చెందినట్లు నెక్కొండ ఎస్సై మహేందర్ తెలిపారు. నెక్కొండలోని అశ్విని బిర్యానీ పాయింట్‌లో చెన్నారావుపేట మండలం లింగగిరికి చెందిన దాసరి కుమార్ పనిచేస్తూ హెూటల్‌లో పని ఆలస్యమైనప్పుడు బిర్యాని పాయింట్‌లోనే పడుకునేవాడు. బిర్యానీ పాయింట్ ఓనర్ బానోత్ కవిత రాత్రి ముగిసిన వెంటనే ఇంటికి వెళ్లి పోగా కుమార్ అక్కడే నిద్ర పోయాడన్నారు. కుమార్ బిర్యానీ పాయింట్ బిల్డింగ్‌పై పడుకొని రాత్రి మూత్ర విసర్జన గురించి లేచి నిద్రమత్తులో మెట్లు అనుకొని కిందికి దిగబోయి పైనుంచి కింద పడి చనిపోయినట్లు మతుని తండ్రి వీరయ్య ఫిర్యాదు చేసినట్లు ఎస్ఐ చెప్పారు. తలకు దెబ్బ తాకి రక్తస్రావమై పడి ఉండి మొఖం నుదురు భాగాన, కన్ను పైన, తల వెనకాల దెబ్బ తగిలింది చనిపోయినట్లు గుర్తించామన్నారు.

మాజీ సర్పంచ్‌కు పలువురి పరామర్శ

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ చల్లా చెన్నకేశవరెడ్డి తల్లి పూలమ్మ అనారోగ్యంతో మతి చెందగా బీఆర్ఎస్ నాయకులు మతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళు లులర్పించారు. సొసైటీ చైర్మన్ మారం రాము, మాజీ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, అడ్వకేట్ కొమ్ము రమేష్ యాదవ్, తాటి పెళ్లి శివకుమార్, దేవనబోయిన వీరభద్రయ్య, కొణిజేటి బిక్షపతి, కారింగుల సురేష్, దాసరి శ్రీనివాస్, ఈదునూరి వెంకన్న, గరికపాటి కష్ణారావు పరామర్శించారు. నర్సంపేట పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి సంతాపం తెలిపారు. పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరి ప్రసాద్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బండి శివకుమార్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, కుసుమ చెన్నకేశవలు, ఈదునూరి సాయికష్ణ, మెట్టు నరసింహారెడ్డి ,రావుల మహిపాల్ రెడ్డి, బొమ్మెరబోయిన రమేష్, రావుల నరసింహారెడ్డి, యాకాంతం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

వరంగల్ పార్లమెంటులో..

7న సీఎం రేవంత్ రోడ్డు షో -8న పిఎం మోదీ సభ

ఉద్దండుల ప్రచార హోరు..

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఈ నెల 7వ తేదీన హన్మకొండ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ తరుపున రోడ్డు షో నిర్వహించనున్నారు. ఈ నెల 8వ తేదీన కాజీపేట మండలంలోని తిమ్మాపూర్‌లో ప్రధాని మోదీ బీజేపీ తరుపున బహిరంగసభలో ప్రసంగించనున్నారు. ఈ ప్రచారంతో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రచారం తారాస్థాయికి చేరనుంది. సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షోకు కాంగ్రెస్ పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాల ప్రజలను సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షోకు తరలించడానికి వరంగల్ తూర్పు నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి కొండా సురేఖ, హన్మకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు క్షేత్రస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేసి రోడ్డు షో విజయవంతానికి కసరత్తు పూర్తి చేశారు. ఈ నెల 8న ఉదయం 11.30గంటలకు ప్రధాని మోదీ బహిరంగసభను కాజీపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో నిర్వహించడానికి బిజెపి నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం పతాకస్థాయికి చేరింది. ఈనెల 7న హన్మకొండ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ తరుపున సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డుషోకు విచ్చేయనున్నారు. వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు నియోజకవర్గాలతోపాటు వర్ధన్నపేట నియోజకవర్గాలపై దృష్టి సారించడంలో భాగంగానే సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డు షోను ఇక్కడ ఏర్పాటు చేసినట్లు ప్రచారం జరుగుతుంది. బిజెపికి నగర ప్రాంతంలోనే ఓటింగ్ ఎక్కువ వుండే అవకాశముందని భావించి కాంగ్రెస్ పార్టీ 7న సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డుషోకు ఏర్పాటు చేశారు. రోడ్డు షో విజయవంతానికి ఎమ్మెల్యేలు బూత్‌స్థాయి నేతలతో సమావేశాలు నిర్వహించి జన సమీకరణకు కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ



అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు పక్కా చేయడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఈ రోడ్డు షోలో మరింత పదునైన విమర్శలు చేయడమే కాకుండా, వరంగల్ జిల్లాపై వరాల జల్లు కురిసే అవకాశం లేకపోలేదు.

నగరప్రాంతంపై నజర్..

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో అన్ని నియోజకవర్గాల కంటే గ్రేటర్ వరంగల్ నగరం ప్రాంతంలోని ఓటింగ్‌పై కాంగ్రెస్ పార్టీ దృష్టి సారించింది. నగరప్రాంతంలో బిజెపి ఓటింగ్ ఎక్కువ వుండే అవకాశముందని భావించి పార్టీ నగరంలో సీఎం రోడ్డు షోతో వాస్తవాలు ప్రజలకు చెప్పి బిజెపిని ఓడించడానికి ఓటర్లను సన్నద్ధం చేయాల్సిన అవసరాన్ని కాంగ్రెస్ గుర్తించింది. ఈ క్రమంలోనే గ్రేటర్ వరంగల్‌లోని వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గాలను ప్రభావితం చేసే విధంగా ప్రచారం చేయాలనే ఉద్దేశంతో సీఎం రోడ్డుషోను నగరంలో ఏర్పాటు చేశారు. కేవలం హన్మకొండ చౌరస్తాలో మాత్రమే ఈ రోడ్డు షో వుంటుందా ? లేక వరంగల్ చౌరస్తాలో కూడా నిర్వహిస్తారా ? అనేది నిర్ధారణ కావాల్సి వుంది. ఏదేమైనా ఈ రోడ్డు షోలో సీఎం రేవంత్‌రెడ్డి బిజెపితో ఎదురయ్యే ప్రమాదంపై ఎక్కువ ఫోకస్ చేసే అవకాశమున్నట్లు పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ఇదే క్రమంలో ఈ మూడు నియోజకవర్గాల ప్రధాన సమస్యలపై కూడా సీఎం హామిలిచ్చే అవకాశం లేకపోలేదు. ఈ రోడ్డు షో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో కాంగ్రెస్ గెలుపు అవకాశాలను తీవ్రంగా ప్రభావితం చేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అత్యంత విశ్వాసంతో వున్నాయి.

8న మోదీ సభ

బిజెపి నేతలు వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో విజయం సాధించాలనే కృతనిశ్చయంతో ప్రధాని మోదీ సభను ఈ నెల 8వ తేదీన నిర్వహిస్తున్నారు. కాజీపేట మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో ఈ బహిరంగసభను నిర్వహించడానికి ఆ పార్టీ ఏర్పాట్లు చేస్తుంది. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ముస్లిం, క్రిష్టియన్ల ఓట్లు అధికంగా వున్నాయి. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ ప్రసంగం సైతం బిజెపి గెలుపు, ఓటములను ప్రభావితం చేసే అవకాశం లేకపోలేదు. వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోకి వచ్చే తిమ్మాపూర్ గ్రామంలో ఈ సభను నిర్వహిస్తున్నారు. బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ఈ సభను విజయవంతం చేయడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో వరంగల్ తూర్పు, వరంగల్ పశ్చిమ, వర్ధన్నపేట నియోజకవర్గాలతోపాటు ఇతర నియోజకవర్గ ప్రజలను సమీకరించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ రెండు సభల నేపథ్యంలో వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో ప్రచారం మరింత పదునుతేలే అవకాశముంది.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలి

వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

పొరపాట్లకు తావులేకుండా ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి ప్రావీణ్య పేర్కొన్నారు. మే 13న లోకసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దష్ట్యా ఆదివారం వరంగల్ ఏనుమాముల మార్కెట్‌లోని ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, అసంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం,వీవీ పాట్, సియుల కమీషనింగ్ ప్రక్రియను కేంద్ర ఎన్ని కల సాధారణ పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్‌తో కలసి జిల్లా ఎన్నికల అధికారిణి, కలెక్టర్ పి. ప్రావీణ్య పరిశీలించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజక వర్గానికి చెందిన 279 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజర్వుతో కలుపుకొని) 1046 బ్యాలెట్ యూనిట్ లు, 348 కంట్రోల్ యూనిట్‌లు, 390 వీవీపాట్‌లను 32 టెబుల్స్ ద్వారా కమీషనింగ్, వరంగల్ తూర్పు నియోజకవర్గానికి చెందిన 230 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (20 శాతం రిజ ర్వుతో కలుపుకొని) 862 బ్యాలెట్ యూనిట్‌లు, 287 కంట్రోల్ యూనిట్‌లు, 322 వివిపాట్‌లను 21 టెబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ నియోజక తూర్పు, వర్ధన్నపేట, వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు అశ్విని తానాజీ వఖేడే, సిదం దత్తు, తహసీల్దార్ లు మహ్మద్ ఇక్బాల్, నాగేశ్వర్‌రావు, విజయ్ ఎన్నికల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలింగ్ సమయం గంట పెంపు

ఈ నెల 13న జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో పోలింగ్ సమయాన్ని ఒక గంట పెంచుతూ కేంద్ర ఎన్నికల సంఘం ఉత్తర్వులు జారీ చేసినట్లు వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందువల్ల పోలింగ్ సమయాన్ని ఈ ఎన్నికల్లో ఉదయం 7నుండి సాయంత్రం 6గంటల వరకు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గంలోని (6) అసంబ్లీ సెగ్మెంట్లు స్టేషన్ ఘన్పూర్, పాలకుర్తి, పరకాల, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేటలలో ఉదయం 7గంటల నుండి సాయంత్రం 6గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు.



కడియం కావ్య గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-కాశిబుగ్గ

పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పిలుపునిచ్చారు. ఆదివారం వరంగల్ మండల పరిధిలోని 3వ మరియు 14వ డివిజన్ బూత్ బూత్ సాయి నాయకులతో వజ్ర గార్డెన్‌లో జరిగిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ ఇన్చార్జులు, కన్వీనర్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీలో కొత్త పాత అనే తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రచార కమిటీ, సోషల్ మీడియా, మీడియా కమిటీలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. దళితులు మైనారిటీ ముస్లింలు ఎప్పుడు కాంగ్రెస్ వైపే ఉంటారని, మనకు అనుకూలంగా మలుచుకోవాలన్నారు. సమావేశంలో డిసిసిబి బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, రాష్ట్ర నాయకులు పెరుమండ్ల రామకష్ణ, చిటూరి అశోక్, వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను సుధాకర్, కార్పొరేటర్లు జన్ను శిభారాణి - అనిల్, తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు జన్ను అభిషేకం, జన్ను అరుణాకర్, బుద్దే పెద్దన్న, అడుప మహేష్, అడిగొప్పుల సాంబేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు

గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ పరిధిలోని చాకలి ఐలమ్మ నగర్, సుందరయ్య నగర్, ఎన్టీఆర్ నగర్ గ్రామాలకు చెందిన సుమారు 300 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కొత్త పాత అనే తేడాలు లేకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు

ఎర్రబెల్లి ప్రచారాన్ని విజవంతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఎంపీటీసీ పరిధిలోని ఆయా గ్రామాల్లో బాగంగా వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి మారే పల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం సోమవారం మండలం ఆయా గ్రామాల్లో ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న క్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఏడు దొడ్ల జితేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని అన్నారం షరీఫ్, కల్లెడ,దౌలత్ నగర్, చింతనెక్కొండ, ఏనుగల్లు, చౌటపల్లి, తురుకల సోమారం, వడ్లకొండ, గోపనపల్లి, కొంకపాక, పర్వతగిరి గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే నవభారత నిర్మాణం

నవతెలంగాణ-నర్సంపేట

నవభారత నిర్మాణానికి రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కలిసిరావాలని టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి శ్రీనివాస్ కోరారు. ఆదివారం టీజేఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడారు. పదేండ్ల బీజేపీ పాలన మేక్ ఇన్ ఇండియా పేరుతో ఆడుతున్న నాటకాలు ఇంతా అంతా కాదన్నారు ఈ నినాదం అర్థం స్వదేశీ పరిశ్రమలను పెంచడం కాదనీ, దేశంలో వ్యాపారం చేయడానికి విదేశీ పెట్టుబడులను ఆకర్షించడానికేనన్నారు. విదేశీ పెట్టుబడులతో దేశం అభివద్ధి సాధిస్తుందన్న అబద్ధపు ప్రచారంతో విదేశీ ఉత్పత్తి పెట్టుబడి గాలికి వదిలేశారన్నారు. మరోవైపు మేక్ ఇన్ ఇండియా అంటూనే స్వవలంబన కూర్చున్న లాభాల్లో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు పెట్టుబడిదారులకు మోడీ అమ్మివేసిందనాన్నారు. కార్పొరేట్లకు సంస్థలకు సకల సౌకర్యాలతో పాటు భూములు లేని నిరుపేదలకు ఇవ్వాల్సిన భూములను కూడా దానం చేస్తుందని, చివరికి అటవీ హక్కుల చట్టాన్ని కూడా తప్పుదోవ పట్టించి అటవీ భూములను కూడా కార్పొరేట్ శక్తులకు అప్పజెప్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో లక్షలాది శాశ్వత ఉద్యోగాలను వీఆర్ఎస్ తదితర పేర్లతో తొలగించారని, పర్మినెంట్ పోస్టు లకు నీళ్ల వదిలి తాత్కాలిక జాబు మేళ పేరుతో గుట్ట తరహా ఉద్యోగాలను తెర లేపారన్నారు. చివరికి అగ్నిపర్ పేరుతో సైన్యంలోని ఉద్యోగాలను తాత్కాలిక ఉద్యోగాలుగా మార్చారన్నారు. వివిధ సర్వే నివేదికల ప్రకారం దేశంలో 2.7 లక్షల శాశ్వత ఉద్యోగాలు తగ్గిపోయాయని తేల్చిచెప్పాయన్నారు. రైతు రంగానికి ఉరివేస్తూ భారత వ్యవసాయ రంగాన్ని దెబ్బతీసి కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తుందన్నారు. మూడు నల్ల చట్టాలు తీసుకువచ్చి కనీసం మద్దతు ధర అడిగిన రైతులను అక్రమ కేసులతో నిర్బంధం కొనసాగిస్తుందని విమర్శించారు. చాలా కీలకమైన మరో విషయం ఏమిటంటే కేంద్రంలో ఉన్న అధికారాన్ని పెట్టుకొని ప్రధాని మోడీ అన్ని కంపెనీలను గుజరాత్ కి తరలిస్తున్నాడన్నారు.



మరోవైపు తెలంగాణలోను ఇదే విధానాన్ని అవలంబిస్తు తెలంగాణ చరిత్రను వక్రీకరించి నిరంకుశంగా అధికారం చలాయించిన కేసీఆర్ కూడా రాజ్యాంగాన్ని మార్చావలసింది అంటూ కారు కూతలు కూస్తున్నాడన్నారు. బీఆర్ఎస్, బీజేపీ ఓకే భావజాలంతో పనిచేస్తున్నాయని, ఒక దానికి ఒకటి అంతర్గతంగా సహకరిస్తూ బహిరంగంగా మాత్రం కొట్లాడుకున్నట్టు నటిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని దుయ్యబట్టారు. ఒకరేమో విద్వేషాలను రెచ్చగొట్టి మరొకరేమో తెలంగాణ చరిత్రను వక్రీకరించి ఈ ఎన్నికల్లో ఓట్లు దండుకోవాలని చూస్తున్నాయన్నారు. బీజేపీ,బీఆర్ఎస్ లను ఓడించి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశలో అన్ని వర్గాల ప్రజలు, మేధావులు, నిరుద్యోగులు విద్యార్థులు కార్మికులు, కర్షకులు,ఉద్యోగస్తులు, కులాల మతాలకతీతంగా పార్టీలకతీతంగా తమ ఓటును వినియోగించి సెక్యులర్ పార్టీ కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. మహబూబాబాద్ పార్లమెంటరీ అభ్యర్థి బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు. ఈ సమావేశంలో టీజేఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు జావిద్, రాష్ట్ర నాయకులు గుంటి రామచందర్,గుంటి సంజీవ,సోల్తి సాయికుమార్, సాంబరాతి మల్లేశం, ప్రవీణ్ పాల్గొన్నారు.

సుధీర్‌కుమార్ గెలుపే ధ్యేయంగా కృషి చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని కల్లెడ గ్రామంలో ఆదివారం పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి పార్టీ మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం మాజీ సర్పంచ్ చిన్న పాక శ్రీనివాస్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి బీ ఆర్ ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి ముస్తఫా అలీ, మాజీ ఉప సర్పంచ్ చేనూరు సోమయ్య, సీనియర్ నాయకులు వేమునూరు వీరాచారి, ఆదొండ సంపత్, చిన్నపాక శ్రీకాంత్, పిట్టల రాజు, దొంతర బోయిన రాకేష్, తక్కలపల్లి ఉపేందర్ రావు. పసునూరి వినిష్, బాల్య వెంకన్న, దాసరి రాజు, యాసారపు సురేష్, పులుగుజ్జ రాములు, చిన్నపాక వెంకటయ్య, బాల్య కుమారస్వామి దాడి మల్లయ్య చిన్నపాక రాజు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని గోరుగుట్టతండా గ్రామపంచాయతీ పరిధిలో మాజీ సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ ఆధ్వర్యం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బూత్ కన్వీనర్ దేవేందర్, నాయకులు మోహన్, శ్రీను, భాస్కర్, రవి, రమేష్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సార్ నగర్‌లో బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-కాశిబుగ్గ

బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఆదివారం14వ డివిజన్ ఎస్ ఆర్ నగర్‌లో శాఖ అధ్యక్షులు పసలాది మల్లయ్య ఆధ్వర్యంలో కాలనీలోని బొడ్రాయి, హనుమాన్ దేవాలయంలో పూజలు నిర్వహించి బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటా ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు కేతిరి రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేది బిఆర్ఎస్ పార్టీ మాత్రమే అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలను చిత్తుగా ఓడించి డాక్టర్ సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేతిరి సమ్మక్క అంబాల సత్యం,, హైమావతి, నేరెళ్ల సరోజన, చీకటి రవీందర్, పసునూరి సరిత, కన్నం వినమల, కొంక వినాకర్, పిట్టల సంజీవ, ఎండి నర్సరీనా, అందే మధు, ఈరెల్లి రజిత, రాధిక, గౌసియా, అంబాల పద్మ, దాసరి పద్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నరుకుడు యాకయ్య కుమారుడు నరుకుడు రవీందర్ ఇటీవల మతి చెందగా మాజీ ఎంపీపీ వల్లందాసు రంగయ్య స్థానిక నాయకులు కలిసి పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం 50 కిలోల బియ్యం తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ముస్లింలను పట్టించుకోని ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలి

బీఆర్ఎస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు

నవతెలంగాణ-హన్మకొండ

ముస్లింలను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర, ప్రభుత్వాలకు ఓటుతో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మైనార్టీ సెల్ నాయకులు అన్నారు. బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆదివారం రోజున వారు మాట్లాడుతూ...రంజాన్ మాసం సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మసీద్, ఈద్గాల వద్ద కనీస ఏర్పాట్లు చేయలేదని, ప్రత్యేక నిధులు కేటాయించలేదన్న విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం రంజాన్, బక్రీద్ సందర్భంగా అన్ని వసతులు ఏర్పాటు చేసేదని వివరించారు. అంతే కాకుండా బట్టల పంపిణీ, ముస్లిం పండుగలకు అత్యధిక నిధుల కేటాయింపు చేసిందని, రేవంత్ సర్కార్ ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. రాజకీయంగా క్యాబినెట్లో ముస్లింలకు చోటు ఏదిని ప్రశ్నించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ హయాంలో ముస్లింలపై దాడులు పెరిగాయని ఆరోపించారు. మతం పేరుతో దేశంలో బీజేపీ చిచ్చులు పెడుతుందని అన్నారు. ముస్లింల అభ్యున్నతికి తోడ్పాటు నందించిన బీఆర్ఎస్ ప్రభుత్వానికి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు వేయాలని అభ్యర్థించారు. సెక్యులర్ పార్టీ కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు. సమావేశంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు నాయిమోద్దీన్, ఖుద్దూస్, మసూద్, మహమూద్, ఖలీల్, మౌలానా, జెబా, హబీబ్, అఫ్జల్, సలీల్, హజీద్, తదితరులు ఉన్నారు.





స్వీప్ ఆధ్వర్యంలో 5కే రన్

నవతెలంగాణ -హనుమకొండ

పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకుని ఆదివారం వరంగల్, హన్మకొండ జిల్లా ఎన్నికల అధికారుల సంయుక్త ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియం నుండి హన్మకొండ కలెక్టరేట్ వరకు ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు 5కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు పి. ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, వరంగల్ పోలిక కమిషనర్ అంబర్ కిషోర్ ఝా,కేంద్ర ఎన్నికల సాధారణ పరిశీలకులు బందారి స్వాగత్ రణ్వీర్ చంద్, వ్యయ పరిశీలకులు ఏ. దిలీబన్, ధీరజ్ సింగా, ఎంపిడిసిఎల్ సిఎండి వరుణ్ రెడ్డి, జిడబ్ల్యుఎంసీ కమిషనర్ అశ్విని తానాజీ వాఖేడే, ఆదనపు కలెక్టర్ లు రాధిక గుప్తా, సంధ్యారాణి, ట్రైనీ ఐపీఎస్ శుభం, కాకతీయ యూనివర్సిటీ వి సి తాటికొండ రమేష్,ఎన్ ఐ టి డైరెక్టర్ విద్యాధర్ సుబుద్ధి, డిసిపి అబ్దుల్ బారి, వరంగల్, హన్మకొండ జిల్లా అధికారులు, ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది,స్వచ్ఛంద సంస్థలు, వాకర్స్ అసోసియేషన్స్, దివ్యంగులు,యువతి, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ యువ ఓటర్లు తమ ఓటు హక్కును తప్పకుండా వినియోగించుకోవాలన్నారు. ఈ నెల 13న ఎన్నికల పోలింగ్ రోజున ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఓటు వేసే విధంగా యువ ఓటర్లు చైతన్యవంతం చేయాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వర్తించే ఉద్యోగులు ఈ నెల 3 నుండి 8 వరకు పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఓటు వినియోగించు కోవాలని కోరారు.ఈ సందర్భంగా ఎన్నికలలో పోలింగ్‌కు సంభందించిన సందేహాల నివత్తి కోసం స్కాన్ చేసి తెలుసుకొనే ఓటర్ బడ్డీ లోగోను వారు ఆవిష్కరించారు. ఈ నెల 13వ తేదీన ఓటు ఖచ్చితంగా వేస్తామని చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 5కె రన్ లో గెలుపొందిన విజేతలకు ముఖ్య అతిధులు మెడల్స్, ప్రశంసపత్రాలు అందించారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-ఆత్మకూరు

ఆత్మకూరు మండలం నీరుకుళ్ళ గ్రామంలో జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1998-99 సంవత్సరం పదవ తరగతి చదివిన విద్యార్థినీ, విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థులు దాదాపు 25ఏండ్ల తర్వాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులను, జ్ఞాపకాలను గుర్తుకు తెచ్చుకుని సంతోషంగా గడిపారు. ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ, విదేశాల్లో అత్యున్నత స్థానాల్లో స్థిర పడ్డారు. నాడు తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు కుమారస్వామి, ఐలయ్య, మాధురిదేవి, మనోహర్, శ్రీనివాసాచారి, సాంబమూర్తి మాట్లాడుతూ 25 వసంతాల వేడుక తరువాత తమను పిలిచి ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించే లా చేయడం, ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులు మాట్లాడుతూ పట్టుదల, క్రమశిక్షణతో పేద విద్యార్థులకు విద్యాబోధన అందించడం తమ బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. ఈ పాఠశాలలో చదువుకున్న విద్యార్థులందరు తమవంతుగా గురువులను గౌరవించి కతజ్ఞతాభివందనాలు తెలియజేసే బాధ్యత ఉందన్నారు. అనంతరం పూర్వ విద్యార్థిని విద్యార్థులు తదితరులు గురువులను శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ శాతాన్ని పెంచేందుదు వినూత్న ప్రణాళిక

నవతెలంగాణ-సుబేదారి

పోలింగ్ శాతాన్ని పెం చేందుదు ఎన్నికల కమిషన్ అధికారులు వినూత్న ఆలోచన లు ప్రణాళికలతో ముందుకు సాగుతున్నారు. మహిళా సంఘాల సభ్యులతో, మెప్మా ఆర్పీలతో ఓటరు చైతన్య సదస్సులు, విద్యార్థులు, యువతి, యువకులకు ఓటరు నమోదుపై అవగాహన కార్యక్రమం, ఓటు హక్కు వినియోగించడంపై విస్తత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు.ఓటర్లందరు పోలింగ్ బూత్లకు వెళ్లి ఓటు వేసే విధంగా వివిధ రూపాల్లో ఓటరు చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఇప్పటికే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి ఓటర్ల సౌకర్యార్థం పలు యాప్లను అందుబాటులోకి తీసుకొచ్చారు.లోకసభ ఎన్నికలను దష్టిలో పెట్టుకొని ఈసారి పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఓటరు గైడ్'ను తీసుకొచ్చారు. ఎన్నికల కమిషన్ తాజాగా ఓటరు గైడ్ పేరిట బుక్లెట్ విడుదల చేసింది. బూత్ లెవల్ ఆఫీసర్ ద్వారా ప్రతీ ఇంటికి పంపిణీ చేయాలని నిర్ణయించారు. రద్దీ ప్రాంతాల్లో ఓటరు గైడ్ ను బుక్ లెట్ లను పంపిణీ చేసేందుకు నిర్ణయించారు. ఈ గైడ్లో ఓటరు నమోదు నుంచి ఓటు హక్కు వినియోగించుకునే వరకు వివరాలను ఈ గైడ్లో పొందుపర్చారు.

ఎమ్మెల్యే నాగరాజుకు కాలనీవాసుల కృతజ్ఞతలు

నవతెలంగాణ-నయీమ్ నగర్

గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ 56 డివిజన్‌కు సంబంధించి ఇటీవలి ప్రకతి విలయ తాండవంతో ఎస్వీఎస్ కాలనీ కాంపౌండ్ వాల్ కూలిపోయి సుమారు 50ఇండ్లు నీటితో నిండి తీవ్ర నష్టాన్ని కలిగించిన విషయాన్ని స్థానిక 56వ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కె హరిబాబు సహకారంతో ఎమ్మెల్యే నాగరాజు దష్టికి తీసుకొని వెళ్లామని, వెంటనే ఈ విషయానికి స్పందించిన ఎమ్మెల్యే సుమారు రెండు లక్షల రూపాయలను మంజూరు చేసి వెంటనే కాంపౌండ్ వాల్ నిర్మాణం చేయించి నందులకు నాగరాజుకు ఎస్వీఎస్ కాలనీ వాసులు ప్రత్యేక కతజ్ఞతా పూర్వక ధన్యవాదాలు సమర్పిస్తున్నాం అన్నారు.

శ్రామికవర్గ ప్రాపంచిక దృక్పథమే మార్క్సిజం

సీపీఐ(ఎం) నాయకులు ఎం. చుక్కయ్య

నవతెలంగాణ-హనుమకొండ

శ్రామిక వర్గ ప్రాపంచిక దక్పథమే మార్క్సిజం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సభ్యుడు ఎం చుక్కయ్య అన్నారు. ఆదివారం ఆ పార్టీ హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టి. ఉప్పలయ్య అధ్యక్షతన కారల్ మార్క్స్ 206వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ కారల్ మార్క్స్ జీవిత విశేషాలను వివరించారు. మార్క్సిజం అంటే శ్రామిక వర్గ ప్రాపంచిక దక్పథమే అన్నారు. 1818 మే 5న జర్మనీలోని ట్రియర్ నగరంలో జన్మించిన మార్క్స్ యవ్వనంలోనే ఫెడరిక్ ఎంగిల్స్‌తో కలిసి కమ్యూనిస్టు ప్రణాళికని రచించారని, 1848లో కార్మికులకి, కష్టజీవులకి, శ్రామిక ప్రజానీకానికి" ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితేనే మీకు బానిస సంకెళ్ల పోతాయ్" అని పిలుపునిచ్చారని కొనియాడారు. పెట్టుబడిదారి విధానం కార్మికున్ని అదనపు శ్రమదోపిడి చేసే అదనపులాభాలు గడిస్తుందని, అందుకే కార్మిక వర్గం పని గంటల తగ్గింపు కొరకు, శ్రమకు తగ్గ ఫలితం కొరకు పోరాడాలని కమ్యూనిస్టు ప్రణాళికలో పేర్కొన్నారని తెలిపారు. లాభాలు శ్రామిక వర్గం చెమట బిందువులు నుంచి అదనపు శ్రమలో నుంచి వస్తాయి తప్ప పెట్టుబడిదారీ యొక్క పెట్టుబడి నుంచి మాత్రమే రాదని వివరించిన ఘనత కారల్ మార్క్సదని చుక్కయ్య కొనియాడారు. కమ్యూనిస్టు ప్రణాళిక ఫలితమే ప్రపంచంలో కార్మిక వర్గానికి దోపిడి విముక్తి సిద్ధాంతం అందిందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తేలురు ఉప్పలయ్య, జిల్లా నాయకులు మందసంపత్, కాజీపేట మండల నాయకులు ఓ సాంబయ్య జంపాల రమేష్ సంటి రవి, కే రాజు జస్వంత్ భాగ్యలక్ష్మి రేణుక, అనుష లక్ష్మి, రాజేష్, వెంకన్న, చందులాల్, సరూప, రామ, అడప రోజా తదితరులు పాల్గొన్నారు.



ఎన్నో ఏండ్ల కళ సాకారం

కంఠాత్మకూర్ హై లెవెల్ బ్రిడ్జి పనులు ప్రారంభం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని కంఠాత్మాకూర్ గ్రామ హై లెవెల్ ఫోర్ వే నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం 10 కోట్ల రూపాయలతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి మార్చి 14 న శంకుస్థాపన చేశారు. గత నెల రోజుల నుంచి పనులు పూర్తి చేసి వాహనదారులకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేశారు. నూతన బ్రిడ్జి నిర్మాణం కోసం పనులు వేగవంతంగా అయ్యేలా చర్యలు తీసుకున్న అధికార యాంత్రగానికి గ్రామస్తులు కతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేసారు. ఆదివారం పాత బ్రిడ్జి కూల్చేసి పనులు ప్రారంభించారు. పనులు వేగవంతం చేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, వర్షాకాలం ఇంకొక నెల రోజులు మాత్రమే ఉండడంతో ఈ సమయంలో నిర్మాణం పూర్తి అయ్యేనా లేకుంటే ఈ సంవత్సరం కూడా ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పదా అనే సందిగ్దంలో ప్రయాణికులు ఉన్నారు. ఎట్టకేలకు బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమైనందుకు గ్రామస్తులు, గౌడ కులస్తులు, రైతులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



బ్రిడ్జి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి : జయసాగర్ (గ్రామస్తుడు)

హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని వర్షాకాలం ముందు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంబించినందుకు సంబంధిత అధికారులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్‌వి బోగస్ హామీలు : మాజీ ఎమ్మెల్యే చల్లా

నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ బోగస్ హామీలతో ప్రజలకు అరచేతిలో వైకుంఠం చూపెట్టి గెలిచిందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఆత్మకూర్ మండలంలోని అగ్రంపహడ్, నాగయ్యపల్లి,అక్కంపేట, లింగమడుగు పల్లి, పెద్దాపూర్, కామారం గ్రామాల బిఆర్ఎస్ కార్యకర్తలతో గ్రామాల వారీగా సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ పార్టీ అరచేతిలో వైకుంఠం చూపడం వల్లే ప్రజలు మోసపోయారని, బిఆర్ఎస్ ప్రభుత్వం పడిపోయిందని,దీంతో కాంగ్రెస్ ప్రభుత్వ రూపంలో ప్రజలకు దరిద్రం వచ్చిందని అన్నారు.ఆరు గ్యారంటీ ల్లో ఒక్కటి కూడా అమలు కాలేదని విమర్శించారు. మోసపోతే గోస పడతామని కేసిఆర్ ముందే హెచ్చరించారని, అయినా ప్రజలు వినకుండా మోస పోయారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో గాలి మాటలు చెప్పి మోసగించే వారి మాటలు మరోసారి నమ్మవద్దన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజా సంక్షేమమే లక్ష్యంగా,తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవంతో బతికేలా చేసిన బిఆర్ఎస్ కే మద్దతు తెలుపాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, జిల్లా నాయకులు బొల్లెబోయిన రవి యాదవ్,కాంతాల కేశవరెడ్డి, సావురే రాజేశ్వర్ రావు, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు పాల్గొన్నారు.



వేసవి శిక్షణ శిబిరం కేటాయింపులో నిర్లక్ష్యం

- సీనియర్ హాకీ ప్లేయర్ శివరాం

డివైఎస్ఓ తీరుతో నేటికీ ప్రారంభం కానీ వైనం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రాజకీయ అండదండ లేనిదే వేసవి శిక్షణ శిబిరం కేటాయించబడదు అనేది మరోసారి హాకీ క్రీడా లో రుజువైంది అని హన్మకొండకు చెందిన సీనియర్ హాకీ ప్లేయర్ శివరాం అన్నారు. ఆదివారం శివరాం మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించినట్లుగానే ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నాం ఏప్రిల్ 25లోపు దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశం కల్పిస్తామని డివైస్ఓ అశోక్ తెలపడంతో దరఖాస్తు చేసుకున్నాం కానీ ఈనెల 1న ప్రారంభం కావాల్సిన హాకీ క్రీడా వేసవి శిక్షణ శిబిరం ఇప్పటివరకు అనుమతి ఇవ్వకుండా అశోక్ నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. దరఖాస్తు చేసుకున్న కోచ్ లు ప్రశ్నిస్తే తనదైన రీతిలో ఇష్టం వచ్చినట్లు సమాధానం చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా జాతీయ క్రీడను ప్రోత్సహించడంలో భాగంగా జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని సమీక్ష జరిపి వెంటనే శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.



కారల్ మార్క్స్ ఆశయాలను సాధించాలి

సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి

నవతెలంగాణ-హన్మకొండ

ప్రపంచ కార్మిక వర్గ మహోపాధ్యాయులు కారల్ మార్క్స్ 206 వ సంవత్సరం జయంతి సందర్భంగా హనుమకొండ బాలసముద్రంలోని ఆ పార్టీ జిల్లా కార్యాలయంలో సీపీఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి కారల్ మార్క్స్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి మాట్లాడుతూ ప్రపంచ కార్మిక వర్గ మహోపాధ్యాయులు కారల్ మార్క్స్ ప్రపంచ మేధావి ఇని, ఆయన 2006వ జయంతిని వారి ఆశయమైన దోపిడీ లేని సమ సమాజ నిర్మాణం కోసం పోరాడాలని అన్నారు. మహనీయుడు కారల్ మార్క్స్ ఆయన ఆశయాలను కొనసాగించినప్పుడే ఆయనకు నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మద్దెల ఎల్లేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు మునిగాల బిక్షపతి, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు వేల్పుల సారంగపాణి, ప్రధాన కార్యదర్శి చెక్కురాజు గౌడ్,నాయకులు కొట్టేపాక రవి,శనిగరపు రాజుకుమార్ , పరికరాల రమేష్ , అనిల్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

పలు పార్టీల నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని నార్లపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు కాంగ్రెస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్, వీరేశం, శనిగరం సాంబయ్య ల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. వారికి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరివారు శనిగరపు సాంబయ్య, ఓదేలు, శ్రీధర్, పోచయ్య, కుమారస్వామి, రాజయ్య, ఈర్ల రమేష్, బత్తిని రాజసాబ్, కొమురవెల్లి వీరేశం తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాననీ అన్నారు. అలాగే ప్రతి ఒక్కరు పార్లమెంట్ ఎన్నికలో సైనికుల్లా పనిచేసి కడియం కావ్యాను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

రక్తదానంతో మరొకరికి పునర్జన్మను కల్పించినట్లెనని కేయూ క్రీడల విభాగ అధిపతి ఆచార్య వెంకయ్య అన్నారు. ఆదివారం కేయూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలసేమా వ్యాధి గ్రస్తుల సహాయకార్థం కేయూ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని ఆచార్య వెంకయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన వాకర్స్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో 60మంది సభ్యుల నుంచి హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు,సిబ్బంది రక్తాన్ని సేకరించారు.రక్త దానం చేసిన వాకర్స్‌కు సర్టిఫికెట్‌లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ దేశిని. లక్ష్మినారాయణ,కేయూ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం. రాజిరెడ్డి,డి.బి.వెంకట్, డి. వీరస్వామిగౌడ్, బండారి మొగిలయ్య, వాసుదేవ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ కిషన్ రావు,జి. శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



రక్తదానం మరొకరికి ప్రాణదానం

కేయూ క్రీడల విభాగాధిపతి ఆచార్య వెంకయ్య

నవతెలంగాణ-హసన్‌పర్తి

రక్తదానంతో మరొకరికి పునర్జన్మను కల్పించినట్లెనని కేయూ క్రీడల విభాగ అధిపతి ఆచార్య వెంకయ్య అన్నారు. ఆదివారం కేయూ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తలసేమా వ్యాధి గ్రస్తుల సహాయకార్థం కేయూ మైదానంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆచార్య వెంకయ్య ప్రారంభించి రక్తదానం చేసిన వాకర్స్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో 60 మంది సభ్యుల నుంచి హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ వైద్యులు, సిబ్బంది రక్తాన్ని సేకరించి రక్త దానం చేసిన వాకర్స్ కు సర్టిఫికెట్‌లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ దేశిని లక్ష్మినారాయణ, కేయూ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.శంకర్, ప్రధాన కార్యదర్శి ఎం.రాజిరెడ్డి, డి.వీరస్వామిగౌడ్, బండారి మొగిలయ్య, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధులు డాక్టర్ కిషన్‌రావు, జి. శ్రీనివాస్ గౌడ్, పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం విజయవంతం

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరం ఘనంగా ముగిసింది. కార్యక్రమంలో భాగంగా నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) టీం సహకారంతో శరత్ ఐ హాస్పిటల్ వైద్య సిబ్బంది కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరం విశ్వవిద్యాలయంలోని టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, సెక్యూరిటీలు, వర్కర్లతో పాటు విద్యార్థులకు ఉచిత కంటి పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ డాక్టర్ అర్చనా రెడ్డి, విద్యార్థి సంక్షేమ డీన్ డాక్టర్ ఏవీవీ.సుధాకర్, డాక్టర్ పి.మూర్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కె.పూంగుడి, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ కె. రవీందర్ హాజరై వైద్య పరీక్షల శిభిరాన్ని పరిశీలించి మాట్లాడారు. సిబ్బంది ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యమన్నారు. ఈ శిబిరం ద్వారా వారికి అవసరమైన శ్రద్ధ లభిస్తుందన్నారు. విశ్వవిద్యాలయం విద్యార్థుల యొక్క మొత్తం శ్రేయస్సును దష్టిలో ఉంచుకుని ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా సుమారు 500 మందికిపైగా విశ్వవిద్యాలయ సిబ్బంది, విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రెఫర్ చేయడం జరిగింది. ఈ పరీక్షల ద్వారా, వారికి దష్టి లోపాలు, కళ్ళకు సంబంధించిన ఇతర సమస్యలు గుర్తించి వారికి వైద్య సిబ్బంది సలహాలు సూచనలు చేసి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్‌యూ పీఆర్ఓ కిరణ్‌రెడ్డి, ఏవో శరత్‌కుమార్, విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడి దశదినకర్మలో కన్నీరు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండల కేంద్రం హసన్‌పర్తికి చెందిన కాజీపేట శ్రీనివాస్ ఏప్రిల్ 23వ తేదీన మంచీర్యాలలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృత్యువాతకు గురై విద్యార్థి లోకాన్ని శోక సముద్రంలో ముంచారు. ఆదివారం మంచీర్యాలలో జరిగిన ఉత్తమ ఉపాధ్యాయుడు కాజీపేట శ్రీనివాస్ దశదిన కర్మకు వివిధ ప్రాంతాలలో విద్యా బోధన పొందిన విద్యార్థులు పెద్ద ఎత్తున మంచీర్యాలలోని ఆయన స్వగృహానికి చేరుకొని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. విద్యార్థి లోకానికి ఆయన చేసిన సేవలను జ్ఞాపకం చేసుకొని విద్యార్థులు కన్నీరుమున్నీరుగా విలపించడం మంచిర్యాల ప్రాంతవాసులను దు:ఖితులను చేసింది. ఈ కార్యక్రమంలో కాళేశ్వరం, హసన్‌పర్తి, సీతంపేట, మంచిర్యాల, పెద్దపెల్లి ప్రభుత్వ పాఠశాలల పూర్వ విద్యార్థులతో పాటు ఇతర ప్రాంతాల పూర్వ ఉపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ప్రతినిధులు, బాల్యమిత్రులు శ్రీనివాస్‌కు నివాళు లర్పించారు.

పెద్దాపూర్ బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

నవతెలంగాణ-శాయంపేట

పరకాల నుండి శాయంపేట, పెద్దాపూర్ మీదుగా వరంగల్ వరకు నడిచే పెద్దాపూర్ బస్సు సర్వీసును వెంటనే పునరుద్ధరించాలని దళిత సంఘం నాయకులు మారపల్లి సుధాకర్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. ఈ బస్సు సర్వీస్ తో వరంగల్ వెళ్లే ప్రయాణికులకు ఎంతో ఉపయోగకరంగా ఉండేదని అన్నారు. బస్సు సర్వీస్ రద్దు వల్ల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. వరంగల్ కు వెళ్లే ప్రయాణికులు మాందారిపేట, ములుగు రోడ్డు మీదిగా వరంగల్కు చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ప్రయాణ ఖర్చులు కూడా పెరుగుతున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు స్పందించి రద్దు చేసిన పెద్దాపూర్ బస్సు సర్వీసును పునరుద్ధరించి ప్రయాణికుల కష్టాలు తొలగించాలని సుధాకర్ కోరారు.

సుధీర్ కుమార్‌కు రిటైర్డ్ ఉద్యోగుల మద్దతు

నవతెలంగాణ-హన్మకొండ

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ కే మా మద్దతు అని కడిపికొండకు చెందిన యూనికాన్ ఆర్గాన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రిటైర్డ్ ఉద్యోగులు తెలిపారు. వారు ఆదివారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి చేరుకొని వారి మద్దతును మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ కు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురుతుందని భరోసా ఇచ్చారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు ఎన్నో రకాల లబ్ధి చేకూరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఈగ మల్లేశం, అధ్యక్షుడు సాధినేని సుధాకర్, ప్రధాన కార్యదర్శి తంగళ్లపల్లి రాంచందర్, వైస్ ప్రసిడెంట్ నీలం. బాలరాజు, డైరెక్టర్ రామంచ చేరాలు, శ్రీపతి సారయ్య, గట్ల బిక్షపతి, సదానందం పాల్గొన్నారు.

మధుయాష్కిని మర్యాదపూర్వక కలిసిన అలువాల కార్తీక్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, హనుమకొండకు వచ్చిన సందర్భంగా హనుమకొండ జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అల్వాల కార్తీక్ మర్యాదపూర్వకంగా కలసి బొకే షాలోతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ రానున్న ఎలక్షన్లలో నామినేట్ పోస్టులలో యువతకు పెద్దపీట వేయాలని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి భీమ వినయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మార్త వరుణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
జనగామ
సోమవారం | మే 6, 2024 | www.navatelangana.com

అకాల వర్షంతో ఆగమాగం - పాడి గేదె మృతి



నవతెలంగాణ-కొడకండ్ల

మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో సాయంకాలం ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన భారీ వర్షానికి తీవ్ర నష్టం వాటిల్లింది. కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి ముద్దవ్వడంతో పాటు మామిడి తోటలు పూర్తిగా ధ్వంసమైనాయి. కోళ్ల షెడ్లు ఇంటి మీద పైకప్పులు పెద్ద పెద్ద వృక్షాలు నేలమట్టమైనాయి. రోడ్ల మీద పడిన చెట్లను స్థానిక ఎస్సై శ్రవణ్ కుమార్ ప్రజల సహకారంతో చెట్లను తొలగించారు. అధికారులు సర్వే నిర్వహించి పంట నష్టం జరిగిన వారందరికీ సర్వేనిర్వహించి నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్ చేశారు. మండలంలోని రామవరం గ్రామానికి చెందిన ఖర్దూరి రామ్ రెడ్డి పాడి గేదె మృతి చెందింది. సుమారు దీని విలువ రూ.70000 ఉంటుందని, ప్రభుత్వం న్యాయం చేయాలని అధికారులను కోరారు.

పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్ల గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న 2002-03 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ మహా సమ్మేళనం నిర్వహించారు. విద్యాబోధన చేసిన గురువులకు శాలువాతో సన్మానించారు. చిన్న నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒక్కరినొకరు కలుసుకోని ఆత్మీయ ఆలింగనం చేసుకుని పలకరించారు. ఈకార్యక్రమంలో విద్యార్థులు భాస్కర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అందరిదీ కాంగ్రెస్ కుటుంబమే - గెలుపే లక్ష్యం : ఎమ్మెల్యే

- వరంగల్ గడ్డపై కాంగ్రెస్ గెలుపు ఖాయం : సింగపురం ఇందిర
- చీడ పురుగు చిందులేస్తుంది : కడియం కావ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పార్టీలో కొత్త పాత తేడా లేదని, మనందరి లక్ష్యమొక్కటే, కాంగ్రెస్ పార్టీ గెలుపు అని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం చిల్పూర్ మండలంలోని పల్లగుట్ట గ్రామంలో చిల్పూర్ దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జరిగిన సమావేశం, అలాగే క్రిష్ణాజిగూడెం, దేశాయితండా, గార్లగడ్డ తండా, చిల్పూర్ మండల కేంద్రంతో పాటుగా, మల్కాపూర్, చిన్నపెండ్యాల స్ట్రీట్ కార్నర్ మీటింగ్‌లో టీపిసిసి ప్రధానకార్యదర్శి, నియోజకవర్గ ఇంచార్జ్ సింగపురం ఇందిర, స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరితో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ బీజేపి, బీఆర్ఎస్‌లకు ఓటెస్తే మురుగు కాలువలో వేసినట్లేనని అన్నారు. మతతత్వ బీజేపి పాలనలో, దేశంలో ఏ ఒక్కరికి రక్షణ లేకుండా పోయిందని, బీజేపీ తెలంగాణకు చేసింది ఏమి లేదని, ఓటు కోసం వచ్చే బీజేపీ నాయకులను నిలదీయాలన్నారు. బీజేపీ అభ్యర్థి అరూరి రమేష్ అవినీతి, అక్రమాలతో వందల కోట్లు సంపాదించాడని ఆరోపించారు. అవినీతి పరున్ని ఎన్నుకుంటే మన భూములు మనకు ఉండవని అన్నారు.తనను ఆదరించిన నియోజక వర్గ ప్రజలు, వరంగల్ లోకసభ ఎన్నికలలో డాక్టర్ కడియం కావ్యని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలకు అధిక ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. నియోజకవర్గ అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర మాట్లాడుతూ మనందరి లక్ష్యం ఒక్కటేనని వరంగల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరాలని, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, రాహుల్ గాంధీ ప్రధాని కావాలని ఆకాంక్షించారు. అందుకుగానూ డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గ ప్రజల అభిమానం మరచిపోలేనిదని, మీ ఇంటి ఆడబిడ్డగా ఆశీర్వదించాలని కోరారు. ఘనపూర్‌కు పట్టిన చీడ పురుగు కొద్దిగా మిగిలి ఉందని, చిందులు వేస్తుందని అన్నారు. రాజయ్య అంత నిజాయితీపరుడే అయితే ఎందుకు ఎంపీగా పోటీ చేయడం లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో చిల్పూర్ దేవస్థాన మాజీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్ రావు, జిల్లా ఉపాధ్యక్షుడు జగదీష్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కేశిరెడ్డి లక్ష్మారెడ్డి, ఎంపిపి బొమ్మిశెట్టి సరితా బాలరాజు, వైస్ ఎంపిపి భూక్య సరితానర్సింహ, మండలాధ్యక్షుడు సురేష్, ఎంపిటిసి ఎన్నకూస కుమార్, మాజీ ప్రజాప్రతినిధులు మామిడాల లింగారెడ్డి, జగన్మోహన్ రెడ్డి, బానోత్ రూప్ల నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, రంజిత్ రెడ్డి, భూక్య రమేష్ నాయక్ పాల్గొన్నారు.





కడియం కావ్యను గెలిపించాలి : మునిగెల రమేష్

వరంగల్ పార్లమెంటు నియోజక వర్గ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సీపీఎం మండల కార్యదర్శి మునిగెల రమేష్ కోరారు. మండలంలోని రంగరాయిగూడెం గ్రామంలో ఆదివారం వరంగల్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్య గెలుపును కాంక్షిస్తూ ఇంటింటికి బొట్టు పెట్టే కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ తోట వెంకన్న, నాయకులు నెలమంచ అజయ్ రెడ్డితో కలిసి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ దేశంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగిస్తున్న బీజేపీని ఎన్నికల్లో ఓడించాలని అన్నారు. ఇండియా కూటమిలో భాగస్వామ్య పక్షమైన కాంగ్రెస్ వరంగల్ పార్లమెంటు అభ్యర్థి కావ్యని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, కాంగ్రెస్ నాయకులు మునిగే నర్సింహులు, మంద ఇలిషన్, లింగనబోయిన కుమారస్వామి, లింగనబోయిన రాములు, మోదుంపల్లి కుమారస్వామి, మాజీ సర్పంచ్ అనూష, చట్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.



కేంద్రంలో బీజేపీని గద్దెదించుదాం

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య

నవతెలంగాణ-జఫర్‌గడ్

ఓటుతో బీజేపీని గద్దెదించి, బీఆర్ఎస్, బీజేపీలకు బుద్ధి చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. ఆదివారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ మండలకేంద్రంలో సీపీఎం పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం గుండెబోయిన రాజు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మతోన్మాద బీజేపీని, బీఆర్ఎస్‌లను చిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయాన్ని ఆకాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. దేశంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్ రద్దుచేస్తుందన్నారు. ప్రజాసంక్షేమ పాలనకోసం కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇండియా కూటమి అభ్యర్థిని ఎన్నుకోవాలని అన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు నూకల ఐలయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, అన్నం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ నెల 9న జరిగే కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌ను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు ఎండి షబానా, వడ్లకొండ సుధాకర్, గుండెబోయిన రాజు, నక్క యాకయ్య, నల్ల తీగల శ్రీనివాస్, శంషుద్దీన్, సిద్ధం సోమయ్య, కాంగ్రెస్ నాయకులు ఎండి హబీబ్ ఖాన్, గ్రామాధ్యక్షుడు సముద్రాల సత్తయ్య, మంచాల అనిల్, తాటికాయల రాజేందర్, కుక్కల ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి : కాంగ్రెస్

నవతెలంగాణ-తరిగొప్పుల

వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. అదివారం జనగామ నియోజకవర్గ కొమ్మూరి ప్రతాప రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోరుతూ మండల పరిధిలోని అక్కరాజుపల్లి గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జొన్నగొని నర్సింహులు గౌడ్ ఆధ్వర్యంలో ఇంటిటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో ఫాసిస్ట్ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపాలని, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కేసీఆర్‌ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే, మతతత్వ బీజేపీ పార్టీని మే 13న జరిగే లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్‌నీ గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మంచినీళ్ల సురేష్, మండల ప్రధాన కార్యదర్శి పలుచని రమేష్, గోరంతల వీరన్న, గాలి రాజు, కందారాపు కనకచారి, కార్యదర్శి, గొలుసుల రాజు, పల్చని పరమేశ్వర్, మంచినీళ్ల వెంకటస్వామి, రమేష్, పురుమాని రమేష్, సుంకరి కనకయ్య, ఈశ్వరయ్య, ఆకుల అనిల్, బొమ్మన రమేష్, రాజు, బుస్సా సంపత్ పాల్గొన్నారు.



గ్రామాల్లో కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ భువనగిరి అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆపార్టీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామాలలో ముమ్మరంగా విస్తృత ప్రచారం చేస్తున్నారు.ఆదివారం జనగామ మండలంలోని చీటాకోడుర్, చౌడారం, మరిగడి, పెద్దతండా(ఎం) తదితర గ్రామాలలో ప్రచారం చేపట్టి కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. పేద, బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ మొదటి నుంచి అండగా ఉంటుందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అధికారంలోకి రాగానే అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ధర్మ గోవర్ధన్ రెడ్డి, ఎంపీటీసీ మెరుగు బాలరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ దూడల సిద్ధయ్య గౌడ్, చీటాకోడూర్ అధ్యక్షుడు చిక్కుడు వెంకటేష్, చౌడారం అధ్యక్షుడు మునిగే వెంకటేష్, మరిగడి అధ్యక్షుడు కర్రే పరశురాములు, పెద్దతండ అధ్యక్షులు గుగులోతు వాలియా, సీనియర్ నాయకులు నర్సింగరావు, బడికె కృష్ణస్వామి, పిఎసిఎస్ చైర్మన్ మహేందర్ రెడ్డి, కూరాకుల అనిత తదితరులు పాల్గొన్నారు.

నర్మెట్ట : చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కొరకు నర్మెట మండలంలోని మచ్చు పహాడ్ గ్రామంలో ఆంజనేయ స్వామి, దేవాలయంలో పూజలు చేసి కాంగ్రెస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచారం నిర్వహించారు. జనగామ డిసిసి కార్యదర్శి గంగం నరసింహారెడ్డి, భూక్య జయరాం నాయక్, ఓబిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి యాదయ్య, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్ గొల్లపల్లి కుమారస్వామి గౌడ్, కిషన్ సెల్ మండలాధ్యక్షుడు చేవుల పర్శరాములు, అధికార ప్రతినిధి బైరగోని అంజయ్య, నాగపూరి బాలరాజు గౌడ్, గొల్లపల్లి అంజయ్య గౌడ్, బ్రడల రమేష్, గొల్లపల్లి బాలచందర్ గౌడ్, ప్రశాంత్, నరేష్, రాజు పాల్గొన్నారు.

బచ్చన్నపేట: మండలంలోని పోచన్నపేట గ్రామంలో కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కాంగ్రెస్ యువ నాయకులు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల కోసం పరితపించే చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు నూకల బాల్‌రెడ్డి, పోచన్నపేట గ్రామాధ్యక్షులు ఆకిరెడ్డి రెడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి

మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్‌లో నేడు భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కోసం ఏర్పాటుచేసే ఆత్మీయ సమావేశం జయప్రదం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు బోడిగం చంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి హాజరు అవుతున్నట్లు, కార్యక్రమాన్ని జయప్రదం చేయలని కోరారు.

పిడుగు పాటుకు కాడెద్దు మృతి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పిడుగుపడి కాడెద్దు మృతి చెందిన ఘటన ఆదివారం సాయంత్రం మండలంలోని చాగల్ గ్రామంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. అదేగ్రామానికి చెందిన ఆకుల రవీందర్ ఎప్పటిలాగే తన వ్యవసాయ పొలంలో ఎద్దును కట్టేసి వచ్చాడు. ఆదివారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగుపడి సుమారు రూ. 60 వేల విలువ గల కాడెద్దు మృతి చెందింది. రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని కోరారు.

ప్రజాస్వామ్య విలువలు ఉండాలంటే...

సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ
జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి

కమ్యూనిస్టులు గెలవాలి

నవతెలంగాణ-జనగామ

దేశములో ప్రజాస్వామ్య విలువలు బ్రతకాలంటే తట్టసభల్లో కమ్యూనిస్టులు గెలవాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నేతలు గెలిస్తే వ్యాపారాలు చేస్తారని, అదే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపిస్తే 4 కోట్ల తెలంగాణ ప్రజల ప్రయోజనాల కోసం పార్లమెంటులో పోరాటం చేస్తాడని రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఎస్.రమ, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి అన్నారు. ఆదివారం భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల ప్రచారంలో భాగంగా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ పట్టణంలో 3డవ వార్డు బాలాజీ నగర్, 23వ వార్డు బీరప్ప గడ్డ ఏరియాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ పాలనలో సామాన్య ప్రజలకు అన్యాయం జరుగుతుందని చెప్పారు. రాముడిపేరుతో రాజకీయాలు చేస్తే ప్రజా సమస్యలు పరిష్కారం కావని అన్నారు. ప్రజాసమస్యలపై పోరాడుతున్న వారిని గెలిపించాలని, అందుకు జనం పునరాలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. మోడీ పాలనలో నిరుద్యోగుల సమస్య,ధరలపెరుగుదల,చమురు ధరల పెరుగుదల అధికమైందన్నారు. పేదలపై దాడులు పెరిగాయని అన్నారు. సిపిఎం అభ్యర్థి ఎండీ జంహగీర్ ఒక సామాన్య రైతు కుటుంబం నుంచి పేద ప్రజలకు సేవ చేస్తూ ప్రజల్లో ఉంటే మిగతా పార్టీ అభ్యర్థులు పూర్తి విరుద్ధంగా ఉన్నారన్నారు. తనను గెలిపిస్తే ప్రజాసేవకు అంకితం అవుతారన్నారు. ప్రజా సమస్యలపై పోరాటం చేయటానికి వచ్చారని, ఒక్క అవకాశం కమ్యూనిస్టులకు ఇచ్చి పార్లమెంట్‌కు పంపాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, నాయకులు బిట్ల గణేష్, గంగాపురం మహేందర్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి అక్మల్ పాషా, చిదురాల ఉపేందర్, మంగ బీరయ్య, కోయల్కర్ శివాజీ, కోయల్కర్ శ్రీను, కనకరాజు, భూనాద్రి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ మధు

నవతెలంగాణ-లింగాలఘనపురం

స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సమక్షంలో స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని చీటూరు గ్రామంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీటీసీ ఉప్పల మధు కాంగ్రెస్‌లో చేరారు. వారితో పాటుగా మాజీ సర్పంచ్ మోగులగాని స్వామి, మల్ రెడ్డి వెంకట్ రెడ్డి, యరువ శ్రీనివాస్ రెడ్డి, పసుల ఎల్లయ్య, పాసుల కొమురయ్య, మహ్మద్ గౌస్, విరగోని పరమేష్, పబ్బ సోమయ్య, ఎర్ర పరుషరాములు, మలారెడ్డి నాగరెడ్డి, మల్ రెడ్డి వీరారెడ్డి, కాశోజు శ్రీనివాస్, పాశుల కిషన్, గనిపాక రాజు, పసుల ఐలయ్య తదితరులు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో పలువురు అధికారులు ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా వారి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఈ మేరకు రెవెన్యూ డివిజనల్ అధికారి, అసిస్టెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీఎస్ వెంకన్న, తహసిల్దార్ వెంకటేశ్వర్లు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల విధులు నిర్వర్తించే స్థానికేతర ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

వడదెబ్బతో గార్ల పట్టణంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ-గార్ల



వడదెబ్బకు గురై వ్యక్తి మృతి చెందిన విషాద సంఘటన మండల కేంద్రంలో ఆదివారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, స్థానికులు తెలిసిన వివరాల ప్రకారం వాటర్ ట్యాంక్ బజార్‌కు చెందిన జమాలపురి నాగేందర్ (54) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా ఎండ తీవ్రతతో అస్వస్థతకు గురై మృతి చెందారు. మృతుడికి భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

నాగేందర్ కుటుంబాన్ని ఆదుకోవాలని సీపీఎం డిమాండ్

గార్ల పట్టణ కేంద్రానికి చెందిన జమాలపురి నాగేందర్ వడదెబ్బతో ఆదివారం మృతి చెందగా నాగేందర్ కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేందర్‌కు ముగ్గురు కుమార్తెలు,ఒక కుమారుడు ఉన్నారు.ఒక కుమార్తెకు వివాహం కాగ,మరోకుమార్తె ఆరోగ్యపరిస్థితి బాగా లేక 6 సంవత్సరాలుగా మంచానికే పరిమితం కాగా భార్య కుమార్తెకు సేవలు చేస్తుంది. మరోక కుమార్తె ఆరోగ్య పరిస్థితి కూడా అంతంతమాత్రంగానే ఉంది. కుమారుడు రోజు వారిగా కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తుంటాడని ఇప్పుడు ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న నాగేందర్ మృతదేహాన్ని ఉంచడానికి కూడా ఇంటి స్థలం లేని నాగేందర్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల కమిటీ తరఫున డిమాండ్ చేశారు.

గాలి దుమారంకు కూలిన రైల్వే స్టేషనుపై కప్పు

నవతెలంగాణ-గార్ల



ఆదివారం సాయంత్రం వీచిన అకాల గాలి దుమారానికి స్థానిక రైల్వే స్టేషన్‌లో ప్రధాన ద్వారం గోడ, పైకప్పు కూలి పోవడంతో పెనుప్రమాదం తప్పింది. వాతావరణంలో మార్పులతో వీచినగాలి దుమారంతో ఎన్నో ఏండ్ల క్రితం నిర్మించిన రైల్వే స్టేషను గోడపై కప్పు కూలి పోగా, పైకప్పు రేకులు ఎగిరిపడ్డాయి. నిత్యం రద్దీగా ఉన్న ఈ రైల్వే స్టేషనులో పలు రైళు రద్దు కావడంతో రైల్వే ప్రయాణికులు లేక పోవడంతో పెను ప్రమాదం తప్పింది. పైకప్పు గోడ,రేకులు కూలి ఒక్కసారిగా భారీ శబ్దం వినపడటంతో స్థానికులు ఉలిక్కిపడ్డారు.పినిరెడ్డిగూడెంలో పూనెం యశోద రేకుల ఇంటి పై కప్పు ఎగిరి పడి కుటుంబ సభ్యులకు ప్రమాదం తప్పింది.

అకాల వర్షంతో ఆగమైన రైతన్న

నవతెలంగాణ-ఇనుగుర్తి

అకాల వర్షం అన్నదాతలను ఆగం చేస్తుంది. ఆదివారం కురిసిన అకాల వర్షానికి ఇనుగుర్తి మండల కేంద్రంలో ఉరుములు, మెరుపులతో వర్షం పడడంతో రైతులు భయాందోళనలకు గురయ్యారు. మండలంలోని దేవుని గుడి మాన్యంలో ఆరబెట్టిన పంటలు ఎండకుండా కాపాడుకోడానికి పరుగులు తీశారు. ధాన్యం తడిసిపోకుండా టార్పాలిన్లు కప్పారు. అకాల వర్షం కురవడంతో పంట తడిసి చిదురు ధాన్యం తడుస్తుందని కష్టపడి పండించిన పంట కళ్ళల్లో వద్ద ఆరబెట్టిన ధాన్యం తడవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తడిసిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



ఒరిగిన, విరిగిన విద్యుత్ స్తంభాలు...

- పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



నర్సింగాపూర్ తండా గ్రామపంచాయతీ కాలనీలో రెండు సంవత్సరాలుగా కరెంటు పోల్లు విరిగినను అధికారులు పట్టించుకోవడం లేదని సామల నాగయ్య తెలిపారు. తమ కాలనీ ఇప్పగూడెం గ్రామపంచాయతీ, ఉమ్మడి గూడూరు గ్రామ పంచాయతీ సరిహద్దులలో ఉండడంతో ఇప్పగూడెం కరెంటు లైన్‌మెన్ అడగగా ఇది మా సరిహద్దులోనికి రాదని అంటున్నారు. గూడూరు లైన్‌మెన్ అడగగా ఇది మా సరిహద్దులోనికి రాదంటున్నారని నాగయ్య అన్నారు. మొత్తం మా కాలనీలో మూడు ఇంటి మీటర్లు ఉండగా ఒకటేమో ఇప్పగూడెం గ్రామపంచాయతీ పరిధిలోనికి వస్తుంది. రెండు మీటర్లు ఉమ్మడి గూడూరు గ్రామపంచాయతీ లోనికి వస్తాయి. రెండో మీటర్ల నెలవారి కరెంట్ బిల్లు పాలకుర్తి సర్కిల్‌లోనే కడుతున్నాం. మరొక మీటర్‌కి ఏమో ఘన్పూర్ సర్కిల్ పరిధిలోనికి కరెంటు బిల్లు కడుతున్నాం అని వారు తెలిపారు. వాస్తవంగా మా ఇండ్ల నిర్మాణ స్థలం పాలకుర్తి మండల పరిధిలోనే ఉన్నాయి. ఇటీవల కాలంలో పాలకుర్తి కరెంటు ఎఇనీ అడగగా రూ.70 వేల వరకు ఎస్టిమేషన్ వేసి ఇట్టి డబ్బులు కడితేనే కరెంటు పోల్లు వేసి వైరు లాగుతామని అన్నారు అని పేర్కొన్నారు. ఒక కరెంటు పోల్ ఒరిగిపోగా రెండవది విరిగిపోంది. ప్రభుత్వం వెంటనే సర్వే చేసి డిపార్ట్మెంట్ ద్వారా మాకు కావలిసిన సర్వీస్ ఉచితంగా అందించాలని వారు తెలిపారు. ఈ విషయమై కరెంటు ఎఇ రణధీర్‌ను సమాచారం కొరకు ఫోను ద్వారా ప్రదించగా అందుబాటులో లేరు.

బీఆర్ఎస్ ఇంటింటా ఎన్నికల ప్రచారం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



బీఆర్ఎస్ వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్ గెలుపు కోరుతూ ఆదివారం చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్వరాష్ట్ర ఏర్పాటు చేశాక, మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మాయా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయాలని అన్నారు. ఈకార్యక్రమంలో వంశీ, రవి, కిరణ్, సతీష్, కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు గుణపాఠం చెప్పాలి

- కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు రమేష్

నవతెలంగాణ-పాలకుర్తి

పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌లకు తగినగుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు కనకం రమేష్ ప్రజలకు పిలుపు నిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు మునిగల రవీంద్ర, కొండపాక కృష్ణలతో కలిసి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో పార్లమెంటు ఎన్నికల్లో కడియం కావ్య విజయానికి శ్రీకారం చుట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, కాంగ్రెస్ లీగల్ సెల్ జిల్లా నాయకులు చెరుకు చంద్రశేఖర్, బండి మధుసూదన్, చింత జోసెఫ్, నునావత్ హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పిడుగుపాటుతో ఒకరు మృతి

నవతెలంగాణ-జనగామ



పిడుగుపాటుతో మృత్యువాత పడ్డ సంఘటన జనగామ జిల్లా రఘునాథపల్లిలో చోటుచేసుకుంది. ఆదివారం సాయంత్రం జిల్లాలోని పలు మండలాలలో ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ప్రధానంగా జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కోడూరు గ్రామంలో ఆదివారం సాయంత్రం పిడుగు పాటుకు దాసరి అజయ్ అనే యువ రైతుతో ఓ ఆవు, లేగ దూడ మృతి మృత్యువాత పడ్డాయి.జిల్లాలోని జనగామ మండలం వడ్లకొండ,గానుగుపాడు, శామీర్పేట, చిటకోడూరు గ్రామాలతో నర్మెట్ట, తరిగొప్పుల, బచ్చన్నపేట తదితర మండలాలలో ఉరుములు, మెరుపులు ఈదురుగాళ్లతో కూడిన వర్షం కురిసింది. జిల్లాలోని రఘునాథపల్లి మండలం కోడూరులో మృతి చెందిన అజయ్ వ్యవసాయ క్షేత్రంనుండి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో పిడుగు పడింది. మృతుడికి కొద్ది దూరంలోనే తల్లి కూడా ఉంది. తల్లి కళ్ళముందే పిడుగు ఆడడంతో ఆమె ఒక్కసారిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి కొద్ది క్షణాల్లో తేరుకుంది. ఆమె లేచి చూసేసరికి కన్న కొడుకు, ఆవు లేగ దూడ మృత్యువుగా మారి కనిపించాయి. దీంతో ఆమె కన్నీటి పర్యంతమైంది.

యువ రైతు మృతి... వడదెబ్బే కారణమా..?

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండల కేంద్రానికి చెందిన యువ రైతు లక్కిరెడ్డి నరసింహారెడ్డి (48) శనివారం రాత్రి అకస్మాత్తుగా మృతి చెందాడు. అతని మృతితో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి. అతనికి భార్య ఇద్దరు అబ్బాయిలు ఉన్నారు. శనివారం ఉదయం తన వ్యవసాయ బావి వద్దకు వెళ్లి వ్యవసాయ పనులు పూర్తి చేసుకుని సాయంత్రం ఇంటికి వచ్చాడని సాయంత్రం పనులు ముగించుకొని రాత్రి ఇంటికి చేరుకున్నారు. అనంతరం చాతిలో నొప్పి రావడంతో ఆస్పత్రికి తీసుకువెళ్లే లోపే మరణించాడని తెలిపారు. వడదెబ్బ తగలడంతోనే మరణించాడేమోనని పలువురు చర్చించుకున్నారు.

పిడుగుపాటుకు గేదె మృతి

నవతెలంగాణ-దేవరుప్పుల



ఆదివారం రోజు సాయంత్రం ఉరుములతో, ఈదురు గాలులతో కురిసిన అకాల వర్షానికి మండలకేంద్రానికి చెందిన గోలి కృష్ణారెడ్డి గేదె పిడుగుపాటుకు మృతి చెందింది. సుమారు 45 వేల రూపాయలు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

గంజాయి పట్టివేత

నవతెలంగాణ-బయ్యారం



మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా గంజాయి పట్టుకున్నట్లు స్థానిక ఎస్ఐ ఎండి మౌలానా తెలిపారు.ఆదివారం సాయంత్రం ఎస్ఐ మౌలానా పిసి రంజిత్, అనిల్ కుమార్, రమేష్‌లతో కలిసి మండల కేంద్రంలో పెట్రోలింగ్ చేస్తుండగా బయ్యారం డిసిసిబి బ్యాంక్ వద్ద ఒక వ్యక్తి తెలుపు రంగు బస్తాతో ఉండి అనుమానాస్పదంగా కనిపించగా వెంటనే అతడిని పట్టుకొని విచారించి బస్తాలో ఏముందని అడగగా అందులో చింతపండు,గంజాయి ఉందని సమాధానం ఇవ్వగా చూడగా అట్టి బస్తాలో చింతపండు మధ్యలో గోధుమ రంగు ప్లాస్టిక్ టేప్‌తో చుట్టబడిన 5 కట్టల గంజాయి ఉందని తెలిపారు. మొత్తం 9.560 కేజీల గంజాయి ఉన్నదని నిర్ధారించినట్లు తెలిపారు. వెంటనే సదరు ఆదుపులోకి తీసుకొని, గంజాయి సీజ్ చేసినట్లు తెలిపారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

- డీఎస్పీ తిరుపతి రావు



నవతెలంగాణ-గూడూరు

ప్రజలు స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఎస్పీ తిరుపతిరావు సూచించారు. ఆదివారం కొత్తగూడ మండలంలోని సమస్యాత్మకమైన పోలింగ్ కేంద్రాలను, కొత్తపెల్లి, పోగుళ్లపెల్లి, వేలుబెల్లి, గుండంపెల్లి, మొండ్రాయిగూడం, గ్రామాలలోని పోలింగ్ కేంద్రాలను గూడూరు సిఐ కే.బాబురావుతో కలిసి సందర్శించి పోలింగ్ కేంద్రాల పరిసరాలను పరిశీలించారు.అనంతరం ఆయా గ్రామ ప్రజలకు ఓటు యొక్క విలువను తెలియజేశారు. ఎన్నికలు సజావుగా జరగడానికి ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. వారి వెంట కొత్తగూడ ఎస్సై వి దిలీప్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కవితను భారీ మెజారిటీతో గెలిపించాలి



నవతెలంగాణ-బయ్యారం

మహబూబాబాద్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కవితను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలో మాజీ ఎమ్మెల్యే భానోత్ హరిప్రియ నాయక్, మహబూబాబాద్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ బిందు నాయక్ ముమ్మర ప్రచారం నిర్వహించారు. మండలంలోని సింగారం, కొత్తపేట, గంధంపల్లి, సంతులల్ పొడు తండా, బంజరతండ, జగ్గుతండా ఇర్సులపురం, రామగుండల గ్రామంలో ప్రజలను ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు, వైఎస్ ఎంపీపీ తాత గణేష్, సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, మండల నాయకులు ఏనుగుల ఐలయ్య, అంగోత్ శ్రీకాంత్, యూత్ అధ్యక్షులు బాణోత్ లక్ష్మన్ నాయక్, మండల ప్రచార కార్యదర్శి రెపాకుల వెంకన్న, మాజీ సర్పంచ్ వంకుడోత్ జగన్, బండమీది సంపత్, జర్పుల శ్రీను, మండల నాయకులు, యూత్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, ఎంపిటిసిలు మాజీ సర్పంచ్లు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్స్ పాల్గొన్నారు.



రోహిత్ కుంటుంబానికి న్యాయం చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు

నవతెలంగాణ-మహబూబాబాద్

హైదరాబాద్‌సెంట్రల్ యూనివర్శిటీ విద్యార్థి వేముల రోహిత్ కులంపై కాకుండా, తనను వేదింపులకు గురి చేసిన దాని గురించి విచారణ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్బంగా ఎస్ఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్‌లో నిరసన చేపట్టారు. అనంతరం మధు మాట్లాడుతూ రోహిత్ కేసును పునర్విచారణ చేయాడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. నాటి బీజేపీ లీడర్ల వేదింపుల వల్ల ఆత్మహత్య చేసుకుని చనిపోయిన విద్యార్థి రోహిత్ తను కులం గురించి అబద్ధం చెప్పాడని, అందుకే భయపడి చనిపోయాడని 60 పేజీల రిపోర్ట్ కోర్టుకు సమర్పించిందని అన్నారు. పోలీసులు రోహిత్ ఆత్మహత్య చేసుకున్న సందర్భంలో రాసిన లెటర్‌లో వివక్ష గురించి మాట్లాడి యూనివర్శిటీ గురించి రాసిన అంశాలపై విచారణ జరపకుండా పోలీసులు రోహిత్ వేముల కులం ఎమిటి..? కులం కాదు కాబట్టి భయపడి చనిపోయాడని తెలపడం అత్యంత దుర్మార్గపు చర్య అని అన్నారు. ఈ రిపోర్ట్ అంతా బీజేపీ స్క్రిప్ట్ రిపోర్ట్ లాగానే ఉందని జిల్లా కమిటీ విమర్శించింది. తెలంగాణ రాష్ట్ర పోలీసు కేసు రీ-ఓపెన్ చేయడానికి ఆదేశించడం, హైకోర్టులో రిట్ వేయడాని స్వాగతిస్తున్నామని ఇది రాజకీయ అంశంగా కాకుండా రోహిత్ వేములకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనింగ్ కమిటీ సభ్యుడు గుగులోత్ సూర్యప్రకాశ్, గందసిరి జ్యోతి బసు, సింహాద్రి, మురళి, వీరేందర్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో గుణపాఠం చెప్పాలి

- జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మోసపూరిత హామీలు ఇచ్చిన పార్టీలకు ఓటుతో గుణపాఠం చెప్పాలని మహబూబాబాద్ జిల్లా జెడ్పీ ఫ్లోర్‌లీడర్ మంగళపెల్లి శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండలంలోని కంటేయ పాలెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ మారేపల్లి సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈప్రచారంలో గ్రామపార్టీ ఇంచార్జ్ మహంకాళి భూపతి, మాజీ సర్పంచ్ నరేడ్ల శ్రీపాల్ రెడ్డి, ఎంపీటీసీ పల్లె దేవమ్మ, గోసంగి భాస్కర్, మొగిలి, మల్లేష్, పల్లె సర్వయ్య, ఎర్రం రాజు, రాగి జగదీశ్వర చారి, పల్లె యాకన్న, పేరబోయిన ప్రభాకర్, ఆవుల ఉపేందర్, లకిడి శ్రీధర్ రెడ్డి, పల్లె నరేష్, బొమ్మర వినోద్, పోతర్ల కృష్ణ, ఎండి ఇమాన్ సాబు, ఎండి ఎర్ర మాదారు, గోన శ్రీను, గుండ ప్రవీణ్, గుండ ముత్తిలింగం, రామస్వామి, శ్రీధర్, లాబోతు మహేష్, గడ్డం సృష్టి, బొలికొండ మహేందర్, రాగి సోమేశ్వర చారి, నిమ్మల సోమయ్య, నిమ్మల ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



కాలం తెచ్చిన కరువు కాదు - కాంగ్రెస్ తెచ్చిన కరువు : బేతమల్ల చంద్రయ్య

నవతెలంగాణ-ఇనుగుర్తి

కాలం తెచ్చిన కరువు కాదు ఇది.. కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ ఇనుగుర్తి మండల టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల టౌన్ అధ్యక్షుడు బేతమల్ల చంద్రయ్య, కార్యదర్శి గండు నాగన్న ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారానికి వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్ రెడ్డి, శ్రీకారం చుట్టారు. పార్టీ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. ప్రచారానికి వెళ్లిన సందర్భంగా యువతి, యువకులు మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అనీ, వారి సిద్ధాంతాలను రాద్ధాంతాలను ప్రజలు గమించారని అన్నారు. బీజేపీ వ్యాపారస్తుల పార్టీ అన్న ఆయన, ప్రజలను మరింత బీద వాళ్ళను చేయడమే లక్ష్యంగా పనిచేస్తుందని వారు విమర్శించారు. ఏదేమైనా మానుకోటలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి, ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్, గాదుదుల రాజన్న, ఉమాగాని మల్లయ్య గౌడ్, శ్రీనివాస్, గుండె బోయిన కుమారస్వామి, గోపాల్ దాస్ కృష్ణ, మహేందర్, రమేష్, రవీందర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు పిడి బొబ్బిలి వెంకటరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ సెకండరీ పాఠశాలలో ఇనుగుర్తి వాలీబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ క్రీడాకారుల సహకారంతో వేసవి శిక్షణ శిబిరాన్ని ఆదివారం సాయంత్రం బొబ్బిలి వెంకట్ రెడ్డి, లింగారెడ్డి, సట్ల బిక్షపతి వాలీబాల్ కోచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ దూర ప్రాంతాలకు వెళ్లి వేల రూపాయలు వెచ్చించి క్రీడల్లో శిక్షణ తీసుకుంటారని, అలాంటిది ఇనుగుర్తి మండల పరిసర ప్రాంత ప్రజలకు స్థానికంగా ఉచితంగా శిక్షణ ఇస్తున్నామని, ఈ శిబిరాన్ని పిల్లలు సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు. పాఠశాలలో ఇంత చక్కటి మైదానాన్ని తీర్చిదిద్దిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొమ్ము రాజేందర్‌కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారుడు కూటికంటి కిరణ్, దుంపల నాగరాజు, క్యాంప్ కోచ్ కుటికంటి ప్రణయ్, పవన్, సందీప్, నవీన్ క్రీడాకారులు పాల్గొన్నారు.

ముసలమ్మను దర్శించుకున్న అరుణ్ కుమార్



నవతెలంగాణ-గూడూరు

మహబూబాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మైపతి అరుణ్ కుమార్ ఆదివారం కొత్తగూడ మండలంలోని గుంజేడు ముసలమ్మను దర్శించుకుని ముసలమ్మ తల్లి దీవెనలతో ఎంపీగా గెలిచి మళ్లీ నీ వద్దకు వచ్చేలా ఆశీర్వదించు తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.అంతరం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ప్రచారం చేపట్టారు.

ప్రతీ ఎన్నికలో కాంగ్రెస్‌దే విజయం కావాలి : ఎమ్మెల్యే రామచంద్రనాయక్

నవతెలంగాణ-మరిపెడ

ఇకనుంచి జరిగే ప్రతీ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీదే విజయం కావాలని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలం అబ్బాయిపాలెం గ్రామంలో ఏఎస్ఆర్ గార్డెన్ డోర్నకల్ నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సన్నాహక సమావేశం మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి అధ్యక్షతన జరిగింది. ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డితో కలిసి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామచంద్రనాయక్ మాట్లాడుతూ నాకోసం ఎంతో కష్టపడి 53 వేల మెజార్టీ చూపెట్టిన ప్రతి కార్యకర్తకు రుణపడి ఉంటానని, అట్లాగే ఈనెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో బలరాం నాయక్ లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించి మెజార్టీ సత్తా ఏంటో చూపెట్టాలని ఆయన కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. వచ్చే స్థానిక సంస్థ ఎన్నికల్లో గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులకే టికెట్ ఇచ్చే విధంగా చూసుకుంటానని, పదేళ్లపాటు కేసులకు ఆర్థిక ఇబ్బందులకు గురైన వారిని గెలిపించుకునే బాధ్యత నాకు ఇవ్వాలని మంత్రి తుమ్మలను ఎమ్మెల్యే కోరారు.



బీఆర్ఎస్ పాలనలో అవినీతి మయం : ఎమ్మెల్యే మురళి నాయక్

10 ఏళ్ల రాష్ట్రాన్ని దోచుకొని దాచుకొని తిన్న కేసీఆర్ అవినీతిమయంగా మార్చారని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. డోర్నకల్ మహబూబాబాద్ నియోజకవర్గాలలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు అవినీతి అక్రమాలకు అడ్డాలుగా నిలిచారని పేర్కొన్నారు. ఈ నియోజకవర్గాలలో ఇసుక బియ్యం బెల్లం దందా కొనసాగించి అక్రమంగా సొమ్మును పోగు చేసుకున్నారని పేర్కొన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లక్ష కోట్ల రూపాయలు కేసీఆర్ మింగారని ఆరోపించారు.గత ఆగస్టు నెల నుండి వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయినట్లు ఆయన తెలిపారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ రావడంతోటే కరువు వచ్చిందని చెప్తున్నారని దానిని కార్యకర్తలు తిప్పి కొట్టాలన్నారు. రానున్న ఎన్నికల్లో బలరాం నాయక్‌ను డోర్నకల్, మహబూబాబాద్ నియోజకవర్గాల నుండి అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆయన కోరారు.

ఘనంగా డోర్నకల్ ఎమ్మెల్యే వివాహ వేడుకలు..

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ డాక్టర్ ప్రమీల వివాహ వేడుకలను కార్యకర్తలు నడుమ ఘనంగా నిర్వహించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేక్ కట్ చేసి వారిద్దరికీ స్వీట్ అందజేశారు. ఇద్దరు డాక్టర్లు ఉండటం అదృష్టం అన్నారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మండలాధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, గంట సంజీవరెడ్డి, బండి శ్రీనివాస్, బాలు చౌహన్, జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవి నాయక్, గునుగంటి కమలాకర్, జిలకల రమేష్, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, ఎస్‌కె అఫ్జల్, కాలం రవీందర్ రెడ్డి, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, గంధ సిరి అంబరీష, అప్సర్, వందలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని గెలిపించాలి

- ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు, బలహీన వర్గాలకు అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. ఆదివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగామండలంలోని మాటేడు, కిష్టాపురం, చెర్లపాలెం, గోపలగిరి గ్రామాలలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్య గెలుపుకై ప్రచారం చేపట్టారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే యశస్విని మాట్లాడుతూ ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేయడమే లక్ష్యంగా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధిలో 40 ఏళ్ల వెనక్కి వెళ్లిందన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే మరిన్ని అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ఈనెల13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్, బిజెపి అభ్యర్థులను చిత్తుగా ఓడించి కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, కుటుంబ నియంతృత్వ పరిపాలన సాగించిన కెసిఆర్‌ను అసెంబ్లీ ఎన్నికలలో ఇంటికి సాగనంపినట్లే మతతత్వ బీజేపీ పార్టీని లోకసభ ఎన్నికలలో ఓడించి ఇంటికి పంపి, కాంగ్రెస్‌ని ఆదరించాలని కోరారు. రాష్ట్రవిభజన చట్టంలోని హామీలు నెరవేరాలంటే తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి కావ్యకు పాలకుర్తి నియోజకవర్గంలో 50 వేల పైగా మెజార్టీ వచ్చేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సైనికుల పనిచేయాలని పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సుంచు సంతోష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పెదగాని సోమయ్య, కాంగ్రెస్ నాయకులు నరేందర్ రెడ్డి, గంజి ప్రసాద్ రెడ్డి, కందాడి అశోక్‌రెడ్డి, మహేందర్, యాకూబ్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, నడిగడ్డ శ్రీనివాస్,నాగిరెడ్డి, రవీందర్ రెడ్డి, వల్లపు శోభ యాకయ్య, నల్ల మాస మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మిషన్‌కుంటలో అక్రమ మొరం తవ్వకాలు

- రోడ్డు నిర్మాణ పనులకు గుట్టు చప్పుడు కాకుండా వాడకం
- అందోళనలో 40 ఎకరాల ఆయకట్ట రైతులు



నవతెలంగాణ-గార్ల

గుట్టుచప్పుడు కాకుండా అనుమతులు లేకుండా మండలంలోని వేద నాయకపురం గ్రామంలోని మిషన్‌కుంట చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు యథేచ్ఛగా చేపడుతూ రోడ్డు నిర్మాణానికి కాంట్రాక్టర్ వాడుకుంటున్నారని ఆయకట్టు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతరెండు వారాలుగా గార్ల నుండి చిన్న బంజార తండా వరకు నిర్మిస్తున్న డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక మిషన్ కుంట చెరువులో జెసిబిలతో తవ్వకాలు జరుపుతూ ట్రిప్పర్ల ద్వారా రోడ్డు నిర్మాణానికి వాడుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడు కరువైనారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ కుంట ఆయకట్టులో దళిత, గిరిజనులు సన్నా, చిన్న కారు రైతులకు చెందిన సుమారుగా 40 ఎకరాల వరి పంటలను సేద్యం చేసుకుని జీవిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా పెద్ద పెద్ద గుంటలతో అధిక లోతుగా మొరం తవ్వకాలు జరపడంతో పంట పొలాలకు సాగునీరు అందని పరిస్థితి నెలకొందని రైతులు అందోళన వ్యక్తం చేస్తున్నారు.నిబంధనలకు విరుద్ధంగా, రైతుల పంటలకు సాగునీరు అందకుండా సంబంధిత అధికారుల అనుమతులు లేకుండా జరుపుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై పూర్తి స్థాయి విచారణ చేపట్టి తవ్వకాలు జరుపుతూ రోడ్డు నిర్మాణ పనులకు మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని, చెరువులలో ప్రమాదకరంగా పూడిక తీసిన గుంటలను పూడ్చి రైతులకు న్యాయం చేయాలని ఆయకట్టు రైతులు సంబంధిత అధికారులను కోరుతున్నారు. చెరువు మట్టి తవ్వకాల విషయమై తహశీల్దారు రవీందర్‌ను వివరణ కోరగా... మట్టి తవ్వకాలపై సమాచారం లేదని ఎన్నికల విధులలో ఉన్నందున తవ్వకాల వద్దకు నేడు సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.





ఎన్నికల ప్రచార సభకు తరలిన సీపీఎం శ్రేణులు

నవతెలంగాణ-గార్ల

ఇండియా కూటమి ఎంపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పోరిక బలరాం నాయక్ గెలుపును కాంక్షిస్తూ సిపిఎం అధ్వర్యంలో మానుకోట జిల్లా కేంద్రంలో జరిగిన ఎన్నికల ప్రచార సభకు మండలం నుండి సిపిఎం శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సిపిఎం పార్టీ శ్రేణులు, సిపిఎం అనుబంధ సంఘాల కార్యకర్తలు బయలుదేరిన ఆటో ర్యాలీని అ పార్టీ మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పదేండ్ల అరాచక పాలనలో సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఓరిగింది ఏమి లేదని మోడి ప్రభుత్వానికి ఈ ఎన్నికలలో బుద్ది చెప్పడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని చెప్పారు. ఈ సభకు తరలిన వారిలో సిపిఎం జిల్లా, మండల నాయకులు బి.హరి నాయక్, వి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, కె.ఈశ్వర్ లింగం, యం.నాగమణి,ఎ.సత్యవతి, బి.ఉపేందర్ రెడ్డి, సిహెచ్. ఎల్లయ్య,బి.లోకేశ్వరావు,సిహెచ్.బాబు, ఎ.మోహన్, వి.కొండయ్య, జి.అశోక్, కె.రామకృష్ణ, జి.వీరభద్రం, లల్యా, జడ శ్రీను తదితరులు ఉన్నారు.

బలరాం నాయక్‌కు మద్దతుగా సీపీఎం నాయకులు

ఇనుగుర్తి : మానుకోటలో జరుగుతున్న ఎన్నికల ప్రచార సభ జయప్రదం చేయడానికి బయలుదేరిన సిపిఎం ఇనుగుర్తి మండల నాయకులు, టౌన్ అధ్యక్షుడు ఆవుల వెంకన్న మాట్లాడుతూ భాజాప పదేళ్ల కాలంలో దేశ అభివృద్ధిని మరచి మత విద్వేషాలను సృష్టించిందని విమర్శించారు. ప్రజల్లో భావోద్వేగం రెచ్చగొట్టి లబ్ది పొందాలని ప్రయత్నం తప్ప ప్రధాని మోదీ దేశానికి చేసిందేమీ లేదన్నారు. రాజ్యాంగాన్ని, దేశాన్ని కాపాడాలంటే భాజాపాను ఓడించడమే తమ లక్ష్యం అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కావటి నరసయ్య, గంజి సంజీవరెడ్డి, ఆవుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



బలరాం నాయక్‌ను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి



నవతెలంగాణ-తొర్రూరు

కేంద్ర మాజీ మంత్రి, మహబూబాబాద్ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ తల్లి పోరిక లచ్చి బాయ్ మృతి చెందడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదివారం సందర్శించి పరామర్శించారు. అనంతరం మృతదేహానికి పూలమాలవేసి నివాళులుఅర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు పిఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, బ్లాక్ అధ్యక్షులు హమ్యా నాయక్, సీనియర్ నాయకులు యాకుబ్ రెడ్డి, విజయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

మండల కాంగ్రెస్ నాయకుల...



బయ్యారం : మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అబ్యర్థి బలరాం నాయక్ మాతృమూర్తి లచ్చి బాయి స్వర్గస్థులవగా హన్మకొండలో వారి స్వగృహంలో మృతదేహాన్ని ఆదివారం మండల కాంగ్రెస్ నాయకులు సందర్శించి పూల మాలవేసి నివాళులు అర్పించి వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, సొసైటీ చైర్మన్ మూల మధు కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ, మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ కిషన్ నాయక్, జిల్లా కార్యదర్శి ముల్కూరి వీరారెడ్డి, జిల్లా ఎస్టీ సెల్ ఉపాధ్యక్షుడు బానోత్ రాము నాయక్, మండల ప్రధానకార్యాదర్శి గట్ల గణేష్, పట్టణ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, పగడాల శ్రీనివాస్, భూక్య రవి నాయక్, గంగవత్ రవి నాయక్, పృథ్వి, చల్ల గోవర్ధన్, తాడబోయిన ప్రభాకర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కనకయ్యకు మంత్రి...

కేసముద్రం రూరల్ : ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి ఇటీవల మృతి చెందారు. ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, పలువురు కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కోరం కనకయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు సాధు రమేష్ రెడ్డి, కేసముద్రం మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్, సామల నర్సయ్య, ఎర్రం శెట్టి అశోక్ తదితరులు పాల్గొన్నారు.





కాంగ్రెస్, బీజేపీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

కాంగ్రెస్, బీజేపీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనా చారి, వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాకేష్‌రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఇంటింటికి తిరుగుతూ వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఉద్యమకారుడు డాక్టర్ సుధీర్ కుమార్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోయారన్నారు.ఎన్నికల్లో ఇచ్చినవాగ్దానాలను అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. హామీలు అమలు కావాలంటే ప్రజలు బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు. ఉద్యమకారుడైన డాక్టర్ సుధీర్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే వరంగల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. బీఆర్ఎస్‌కు భారీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు సమన్వయంతో పని చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థానం మాజీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్ కుమార్, శ్రీరామ్ సుధీర్, పాలకుర్తి యాదగిరిరావు, దుంపల సమ్మయ్య జ్ఞానేశ్వర చారి, వేముల రఘు, వేణుగోపాల్ రావు, ఎండీ షర్ఫుద్దీన్, అనపురం రవి, రెడ్యబోయిన గంగాధర్ యాదవ్, కృష్ణమూర్తి, వెంకట్ రెడ్డి, చిలుక బిక్షపతి, సుంకరి ఏసయ్య పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ-దంతాలపల్లి

మండల కేంద్రంలోని జిల్లా ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాలలో2008-09 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణు మాధవరెడ్డి, సోమయ్యలతో పాటు ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు చిల్ల ఉమరాని, జుజ్జురి స్వరూప, గంధసిరి అనూష తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ మార్కెట్‌కు సెలవులు

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ వ్యవసాయం మార్కెట్‌ను ఈనెల 7 నుండి 14 వరకు సెలవు ప్రకటిస్తున్నట్లు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి తెలిపారు. వర్షం వచ్చే సూచన, వాతావరణం బాగా లేనందున, ఎండ తీవ్రత ఉన్నందున మరియు హమాలీ సమస్య ఉన్నందున మార్కెట్‌కు వరుసగా 8 రోజులు మార్కెట్‌కు సెలవు ఉంటుందని, తిరిగి 15 బుధవారం క్రయవిక్రయాలు నడుస్తాయని తెలిపారు.


కావ్య గెలుపు కోసం ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల

వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యం అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఆదివారం మండలంలోని రామవరం, పాకాల గ్రామాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటా ఓటు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. మండలాధ్యక్షుడు సురేష్ నాయక్ ప్రభుత్వం చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఓటు అడిగారు. ఈ కార్యక్రమంలో రామవరం పట్టణ అధ్యక్షుడు నక్క సారయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా కమ్యూనిటీ హాల్..!?





నవతెలంగాణ-ఇనుగుర్తి

మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం(ఎస్సీ కమ్యూనిటీ హాల్)ను నిర్మించి 10 సంవత్సరాలు అవుతున్న ప్రారంభానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వం ఎన్నో నిధులు వెచ్చించి కొత్త భవనాన్ని కట్టించి ఏండ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు భవనం ప్రారంభోత్సవం కాకపోవడంతో గ్రామంలో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్రంలోని అనేక గ్రామాల్లో కొత్త భవనాలు నిర్మించుకునేందుకు నిధులు లేక ఎదురుచూపులు చూస్తుంటే ఈ గ్రామంలో మాత్రం తయారీగా ఉన్న కొత్త భవనం ప్రారంభించడానికి అడ్డంకులు ఏమున్నాయని గ్రామ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నిర్మాణాన్ని వాడకుండా నిరుపయోగంగా ఉంచితే త్వరగా శిథిలావస్థకు చేరుకునే అవకాశంతో పాటు, గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారుతుందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు చొరవ తీసుకొని వెంటనే సీ కమ్యూనిటీ హాల్ ప్రారంభించాలని గ్రామ స్తులు కోరుతున్నారు.

సంవత్సరాలు గడుస్తున్న ప్రారంభించరా..? : బూర రజనీకాంత్



పలుమార్లు అధికారులను సంప్రదించిన ఎటువంటి ఉపయోగం లేదని, భవనాన్ని నిర్మించిన కాంట్రాక్టర్లను కలిస్తే నాకు రావలసిన బిల్లులు రాలేదని అవి వచ్చేదాకా భవనంను వాడుకునే హక్కు నాకు మాత్రం ఉంది అంటూ అందులో వడ్లు, మక్కలు పోసి ఉంచడంతో సంబంధిత అధికారులను సంప్రదించగా పూర్తి బిల్లులు వచ్చేసాయని అంబేద్కర్ సంఘానికి సంబంధించిన వారు వాడుకోవచ్చు అని అంటున్నారు. ఈ విషయంపైన ఎవరు సరిగ్గా స్పందించడం లేదని యువత వాపోతున్నారు. భవనంపై సంబంధిత అధికారులు స్పందించకపోవడంతో పెద్ద ఎత్తున యువత కలెక్టర్‌ని కలవాలని నిర్ణయం తీసుకున్నట్లు రజనీకాంత్ తెలిపారు.

కోటగుళ్ల శిల్ప సంపద ఎంతో అద్భుతం

నవ తెలంగాణ-గణపురం



ప్రాచీన ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వాలు కషి చేయాలని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి కే. జయరాం రెడ్డి ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి ఎన్. రామచంద్ర రావు లు అన్నారు. ఆదివారం గణపురం మండల కేంద్రంలోని కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో వారు కుటుంబ సమేతంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాల అనంతరం ఆలయ పరిసరాలను శిల్ప సంపదను తిలకించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాకతీయులు నిర్మించిన ఆలయాలు ఇప్పటికీ చెక్కుచెదరలేదని వందల ఏళ్ళు గడిచిన నేటికీ కళాఖండాలుగా మిగిలిపోయాయన్నారు. అద్భుత రాతి కట్టడాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. అనంతరం అర్చకులు నరేష్ వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేసి శాలువాలు పూలమాలతో ఘనంగా సన్మానించారు. వారి వెంట గణపురం ఎస్ఐ మచ్చ సాంబమూర్తి ఉన్నారు.

అంతర్రాష్ట్ర చెక్‌పోస్టు వద్ద తనిఖీ : రూ.2లక్షల 94 వేలపట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలోని కాలేశ్వరం అంతరాష్ట్ర చెక్ పోస్టు వద్ద మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు కాళేశ్వరం ఎస్సై భవాని సెఎస్ ఆధ్వర్యంలో ఆదివారం వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తనిఖీలు చేపడుతుండగా మహారాష్ట్ర సిరవంచ నుండి అంబటి పెల్లి గ్రామాన్ని చెందిన అంజి రెండు లక్షల 94వేల 300కాలేశ్వరం నుండి తీసుకెళ్తుండగా వాహనాన్ని తనిఖీ చేయగా ఎలాంటి పత్రాలు లేని2,94,300స్వాధీనం చేసుకున్నట్టు సిఐ తెలిపారు. వాహనాన్ని, డబ్బులను సీజ్ చేసినట్టు తెలిపారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

తాడ్వాయి : మండల కేంద్రంలోని భూపతి ధనలక్ష్మి అనారోగ్యంతో మతిచెందగా వారి దశ దినకర్మకు ముప్పనపెల్లి సహాయ నిధి టీం అధ్యక్షులు అబు సతీష్ వారు వ్యక్తిగతంగా 25 కేజీల బియ్యం సహాయం అందించారు. నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సభ్యులు నవతెలంగాణ విలేకర్ తమ్మల సమ్మయ్య గౌడ్, జ్యోతి విలేకర్ కోగిల సారయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



బూటకపు గ్యారంటీలను నమ్మొద్దు

పోరిక గోవిందా నాయక్

నవ తెలంగాణ-మంగపేట

అధికారం కోసం భూటకపు హామీలను కుమ్మరిస్తూ మోసం చేస్తున్న కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవిందా నాయక్ అన్నారు. గురువారం మండలంలోని, బ్రాహ్మణపల్లి, దోమెడ, రాజుపేట, వాడగూడెం, మల్లూర్, నర్సింహసాగర్, తిమ్మంపేట, కొత్తపేట, బోర్ నర్సాపురం, గ్రామలలోని ఎంపీటీసీ పరిధిలో బిఆర్ఎస్ మండల శాక అధ్యక్షుడు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో పార్లమెంట్ ఎన్నికల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద నాయక్ హాజరై మాట్లాడారు. మోసపూరిత కాంగ్రెస్ పార్టీనీ రైతులు నమ్మొద్దని అన్నారు. రెండు లక్షల రుణమాఫీ చేస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత మాట మారుస్తూ పబ్బం గడుపుతు రైతులను మోసం చేస్తోందన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఓటు వేసే ముందు తెలంగాణ ప్రజల ఆలోచించాలని తెలిపారు. మంగపేట గోదావరి కరకట్టు నిర్మాణం కోసం కవిత ముందుండి పర్మిషన్ తీసుకొచ్చిన విషయాన్ని ప్రజలు గమనించాలని అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి కార్యకర్త ఒక సైనికుల పనిచేసి మన ఆడబిడ్డ మాలోత్ కవితక్కను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, యడ్లపల్లి నరసింహారావు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్,మల్లూర్ దేవస్థాన రెనోవేషన్ కమిటి చైర్మన్ నూతులకంటి ముకుందం, పిఏసిఎస్ డైరెక్టర్ బాబురావు, నర్రా శ్రీధర్ పాల్గొన్నారు.



ఎంపీగా గడ్డం వంశీని గెలిపించాలి

నవతెలంగాణ మల్హర్‌రావు

పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ చేతి గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని భూపాలపల్లి కాంగ్రెస్ ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్,మండల ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు ఓటర్లను కోరారు.పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ చేతి గుర్తుకు ఓటు వేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో ఆదివారం మండలంలోని మల్లంపల్లి, ఇప్పలపల్లి, కొండంపేట గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మేనిపేస్టో లో పెట్టిన ఐదు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ, ఎంపిటిసి ప్రకాష్ రావు, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి,యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మండల రాహుల్, యూత్ నాయకులు సవేందర్, మంథని రాజసమ్మయ్య, జంపయ్య, కాంగ్రెస్ నాయకులు చిన్నమల్లు, శ్రావణ్, పోటు ప్రభాకర్ రెడ్డి,రెవెళ్లి లింగయ్య, మమత, జంగిడి సమ్మయ్య, చంద్రగిరి అశోక్, బోయిని రాజయ్య, జనగామ బాపు, లక్ష్మీ రాజాం, శంకర్, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వెన్నెల శ్రీనాథ్‌ను కలిసిన కళావెలుగు ఛానల్ నిర్మాత

నవతెలంగాణ-ములుగు

ప్రముఖ లిరిక్ రైటర్, విప్లవ గీతాల, ఓ నిర్మల బతుకమ్మ పాటల రచయిత వెన్నెల శ్రీనాధును కళావెలుగు ఛానల్ నిర్మాత కోరే అరవింద్ ములుగులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్రీనాథ్ మాట్లాడుతూ మరుగున పడుతున్న జానపద కళాకారులను, గాయకులను తన ఛానల్ ద్వారా ప్రపంచానికి పరిచయం చేస్తున్న కార్యక్రమం మహెూన్నతమైనదని కొనియాడారు. భవిష్యత్తులో మంచి గీతాలతో ముందుకు సాగాలని అన్నారు. ఈ ప్రస్థానంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు.

ఉద్యమ నాయకుడి రాజీనామా

నవతెలంగాణ-ములుగు

భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి వెంకటాపూర్ మండల బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు కూరేళ్ళ రామాచారి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఆదివారం తెలిపారు.వెంకటాపూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, పార్టీ మండల అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు చేసి, జిల్లా రైతు బంధు సమన్వయ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ, పార్టీకి చేదోడు వాదోడుగా ఉంటూ, పార్టీలో క్రియాశీలకంగా పని చేశానని, ఆదివారం భారత రాష్ట్ర సమితి ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. నియోజకవర్గంలో ఇంచార్జిలా పని తీరు, పార్టీలో గ్రూపు తగాదాలు నచ్చకనే పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.త్వరలోనే భవిష్యత్తు కార్యాచరణతో పాటు ఏ పార్టీలో చెరబోయేది త్వరలోనే తెలియజేస్తానని, పార్టీలో తనకు సహకరించిన నాయకులకు, యువతకు, కార్యకర్తలకు రామాచారి ధన్యవాదాలు తెలిపారు.

మార్క్సిజమే ప్రత్యామ్నాయం

ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతకర్త కారల్ మార్క్స్

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు

నవతెలంగాణ-భూపాలపల్లి

మార్క్సిజమే...ప్రత్యామ్నాయం అని, ప్రపంచ గతిని మార్చిన సిద్ధాంతకర్త కారల్ మార్క్స్ అని,మానవ మనుగడకు పరిష్కారమే మార్క్స్ సిద్ధాంతము పరిష్కారం అని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో ఆ పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కారలు మార్క్స్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బందు సాయిలు మాట్లాడుతూ... పెట్టుబడిదారునికి అత్యధిక లాభాలకు కారణమైన శ్రామికులచే ఉత్పత్తి చేయబడిన 'అదనపు విలువ'ను ప్రప్రథమంగా మార్క్స్ పేర్కొన్నాడని తెలిపారు. సరుకులు ఉత్పత్తి, చెలామణి, వినియోగం సందర్భంగా అదనపు విలువ ఏర్పడటం, శ్రమ దోపిడీలను విశ్లేషించి నిరూపించాడన్నారు. ఆ దోపిడీని రద్దు చేయడం ద్వారానే శ్రామికవర్గం విముక్తి సాధిస్తుందని వివరించడం జరిగిందన్నారు.పోరాటం ఆయన ఊపిరి అని చాలా కొద్ది మందికే సాధ్యమైన ఆవేశం తోనూ, పట్టుదల తోనూ ఆయన పోరాడాడని తెలిపారు. నియంతత్వ



ప్రజాస్వామ్య ప్రభుత్వాలు రెండూ తమ దేశాల నుండి బహిష్కరించాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఆకుదారి రమేష్, కడప శేఖర్, ఈ విజయలక్ష్మి, మేకల మహేందర్, కొండపాక రజిని, దుర్గం. రోజా,ఉషారాణి,, బి బిక్షపతి, పెద్ద పోశాలు, రవి, భారత అక్క, వసంత, ఎండి సుభాన్, ఎండి అబ్బాస్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం కమిషమింగ్ ప్రక్రియ పూర్తి చేయాలి

8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

ఈవిఎం కమిషనింగ్ ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలోని సింగరేణి మినీ ఫంక్షన్ హాల్లో జరుగుతున్న ఈ వి ఎమ్ కమిషనింగ్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ... కమిషనింగ్ చేసే ముందు ప్రతి ఈ వి ఎమ్ ను, వి వి ప్యాట్ లను ఒకటికి రెండుసార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని, ఏ ఒక్క చిన్న పొరపాటుకు కూడా తావులేకుండా చేపట్టాలని తెలిపారు. బియూ లలో అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేలా బ్యాలెట్ పేపర్ సక్రమంగా అమర్చాలని, అలాగే కంట్రోల్ యూనిట్, బాలెట్ యూనిట్ లకు ట్యాగింగ్ చేసేటప్పుడు పోలింగ్ స్టేషన్ నంబర్లను జాగ్రత్తగా పరిశీలించి సీల్ వేయాలని అన్నారు. 30 సెక్టార్లుగా విభజించి అత్యంత భద్రత, వీడియో గ్రఫీ మధ్య కమిషనింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బ్యాలెట్ పత్రాల కూర్పు సక్రమంగా చేపట్టి, బ్యాలెట్ స్క్రీన్ ని అడ్రస్ ట్యాగ్ తో సీల్ చేయాలన్నారు. బ్యాలెట్ యూనిట్ లో అవసరమగు సంఖ్య వరకు అభ్యర్థుల గుర్తులు తదుపరి నోటా తో సహా అప్ లోడ్ చేయాలన్నారు.

వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గానికి 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు ఈవిఎం లలో పోస్టల్ బ్యాలెట్లు అప్ లోడ్ చేస్తున్నట్లు తెలిపారు. వివిప్యాట్ లో కొత్త పేపర్ రోల్ ని, కొత్త పవర్ ప్యాక్ ని పవర్ ప్యాక్ కంపార్టుమెంట్ లో అమర్చాలన్నారు. వివిప్యాట్ లో సీరియల్ నెంబర్, అభ్యర్థి పేరు, సింబల్ లోడింగ్ యూనిట్ తో లోడ్ చేయాలన్నారు. కమిషనింగ్ కి హాజరైన వివిధ పార్టీల ప్రతినిధులు కమిషనింగ్ ప్రక్రియను, సీల్ వేయు విధానాన్ని గమనించాలన్నారు. ఈవిఎం స్ట్రాంగ్ రూమ్ నుండి కమిషనింగ్ హాల్ వరకు సిసి కెమెరాల పర్యవేక్షణలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేశామని, గుర్తింపు కార్డులు లేకపోతే కమిషనింగ్ కేంద్రంలోకి ఎవ్వరిని అనుమతించొద్దని ఆయన స్పష్టం చేశారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో కమిషనింగ్ ప్రక్రియ ఎంతో ముఖ్యమైన గట్టమని అన్నారు. సోమవారం వరకు కమిషనింగ్ ప్రక్రియ పూర్తిచేయనున్నట్లు ఆయన అన్నారు.

అనంతరం భూపాలపల్లిలోని జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న



పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటింగ్ సరళిని పరిశీలించారు. పోస్టల్ బాలెట్ వినియోగానికి వచ్చే ఓటరు సౌకార్యార్థం హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడంతో పాటు ధ్రువీకరణ చేసేందుకు గెజిటెడ్ అధికారులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. మొత్తం నాలుగు పోలింగ్ బూతులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాల వారీగా పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అర్జీ పెట్టుకున్న ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పోస్టల్ బ్యాలెట్ ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు. పోస్టల్ బాలెట్ వినియగించుకునే సిబ్బంది ఎన్నికల సంగం సూచిన ప్రకారం 12 గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి వెంట తెచ్చుకోవాలని అన్నారు. పోస్టల్ బాలేట్ కేంద్రంలో విధులు నిర్వహించే సిబ్బంది ప్రతి ఉద్యోగి ఐడి కార్డ్, ఓటర్ ఐడి, జిల్లా పేరు, పోలింగ్ స్టేషన్ నంబర్లను నిశితంగా పరిశీలించి ఏ చిన్న పొరపాటుకు తావు లేకుండా పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయాలని అన్నారు. 5వ తేదీ నుండి 8వ తేదీ వరకు పోస్టల్ బాలెట్ వినియోగానికి అవకాశం ఉందని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగిసిన తదుపరి ఆన్లైన్ లో నమోదులు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో షామియానా, మంచినీరు, అత్యవసర వైద్య కేంద్రం వంటి మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. పోలింగ్ బూతులోకి ఓటరును క్యూలో పంపాలని, ఓటు హక్కు వినియోగం బహిర్గతం చేకూడదని, అలాగే పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్, నీళ్ల బాటిల్స్, మారణాయుదాలు నిషేదమని నిశితంగా తనిఖీ చేసిన తదుపరి పోలింగ్ కేంద్రంలోకి అనుమతించాలని ఆదేశించారు ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ మంగిలాల్, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి పాల్గొన్నారు.

గాలి వాన భీభత్సం..నేల కూలిన చెట్లు

నవ తెలంగాణ-మంగపేట

ఆదివారం సాయంత్రం మండలంలో కురిసిన గాలివాన భీభత్సం సష్టించింది. గాలి బీభత్సానికి పలు చోట్ల చెట్లు,మొక్క జొన్న పంటలు నేల కూలీ పడ్డాయి. ముఖ్యంగా మండలంలోని కోమటిపల్లి, మొట్లూరు గ్రామాల మధ్య రహదారిపై పలు చోట్ల చెట్లు నెల కూలడంతో ఆ గ్రామాల మధ్య ప్రయాణాలు నిలిచి పోయాయి. కోమటిపల్లి మీదుగా తాడ్వాయి మండలం కాటాపూర్ వెళ్ళే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్డుకు అడ్డంగా భారీ వక్షాలు నేల కూలడంతో ప్రయాణానికి తీవ్ర అంతరాయం ఏర్పడింది. రోడ్డుకు అడ్డంగా కూలిన చెట్లను ఆ రోడ్డు వెంట ప్రయాణం చేస్తున్న ప్రయానికులే నరికి అడ్డు తొలగించకోవడం గమనార్హం.

తాడ్వాయి : మండలంలోని పలు గ్రామాలలో ఆదివారం సాయంత్రం సమయం 3 గంటల నుండి నాలుగు గంటల వరకు, ఒక గంట ఉరుములు, మెరుపులు, పెను గాలులతో కూడిన వర్షం ఏకధాటిగా కురిసింది. ఈ వర్షం ప్రభావంతో 45 డిగ్రీల వరకు ఉన్న ఉష్ణోగ్రత ఒక్కసారిగా పడిపోయింది. దీంతో వేడిగాల నుంచి చల్లని వాతావరణం ఏర్పడింది. ముఖ్యంగా కాటాపూర్, బీరెల్లి, రంగాపూర్, మేడారం, ఊరటం, నార్లాపూర్ మిగతా గ్రామాల్లో కూడా, పలు ప్రాంతాల్లో ఈ వర్షం కురిసింది. గత నెల రోజులపాటు ఉష్ణోగ్రతలు భారీగా పెరగడం అందులోనూ నిన్నటి వరకు వారం రోజులపాటు 42 డిగ్రీల నుండి 45



డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదు కావడంతో ఉక్కపోతతో పాటు, వేడి గాలుల వల్ల జనం తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. అయితే ఈ వర్షంతో ఒక్కసారిగా వాతావరణం చల్లబడడంతో ఊపిరి పీల్చుకున్నారు. 'మే' నెలలో ఈ స్థాయిలో వర్షం పడడంతో ఉష్ణోగ్రతలు ఒకసారిగా తగ్గడమే కాకుండా కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాలు పెరిగే స్థాయిలో వర్షం నీరు ప్రవహించింది. ముఖ్యంగా మామిడి రైతులకు ఈ వర్షం ఉపయోగపడుతుంది. మామిడి పంటలో నాణ్యత పెరగడమే కాకుండా మామిడిని ఆశించే చీడపీడలు కూడా వదిలిపోయే అవకాశం ఉంది. దీంతో మామిడి రైతులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల కలయికతో ఒక మరుపురాని,మరువలేని అమూల్య ఘట్టానికి వేదిక అయింది. 34 ఏండ్ల తర్వాత ప్రభుత్వ పాఠశాలలో 10వ తరగతి చదువుకున్న 1989-1990 బ్యాచ్ పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆదివారం కలుసుకున్నారు. ఆనాటి బాల్యాన్ని గుర్తు చేసుకున్నారు. నేడు బాధ్యతాయుతమైన పౌరులుగా ఆనాటి గురువులను గౌరవించుకున్నారు. గతం ఎప్పుడు మధుర జ్ఞాపకమని, ఇన్నాళ్లైన తర్వాత ఆత్మీయంగా కలుసుకోవడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని, పూర్వ విద్యార్థుల్లో నేను ఒకడిగా ఉన్నందుకు చాలా సంతోషంగా ఉందని మాజీ సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు.ఈ సందర్భంగా ఆనాటి గురువులుమాట్లాడుతూ విద్యార్థుల సమ్మేళనంతో సామాజిక ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయని,కుటుంబ సామాజిక సంబంధాలు,స్నేహ బంధాలు మరింత బలోపేతం అవుతాయని గురువులు అన్నారు.జీవితంలో స్థిరపడిన తర్వాత మమ్మల్ని ఆహ్వానించడం,మళ్లీ కలుసుకోవడం గురు శిష్యులుగా ఆనందాన్ని సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. కార్యక్రమంలో ఆనాటి ఉపాధ్యాయులు తన్నీరు అంకమ్మ ,విశ్రాంత విద్యాధికారి అమీద్, ఆరెందల అంకన్న ,సిరిపురం రాజేశ్వర్‌రావు, ఆర్గనైజర్లు చిగురు వేణు, రఫీ,పెండ్యాల మనోహర్,అజ్మీరా పూల్ సింగ్,రవీంద్ర నాథ్, కారెంగుల శ్రీనివాస్, నర్సేన కష్ణ మూర్తితో పాటు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా జంగేడు వివేకానంద ఉన్నత పాఠశాల 1998- 99 పూర్వ విద్యార్థుల సమ్మేళనం సిల్వర్ జూబ్లీ లీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఆదివారం శ్రీ వివేకానంద పాఠశాల లో చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకే వేదికపై కలిశారు. ఈ సందర్భంగా 25ఏండ్ల తర్వాత విద్యార్థులంతా వివిధ రంగాలలో స్థిరపడి చిన్ననాటి మిత్రులను కలుసుకొని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎవరు ఏ రంగాలలో స్థిరపడ్డారు వారి యోగ క్షేమాలను మంచి చెడులను ఒకరికొకరు పంచుకున్నారు. చిన్ననాటి చిలిపి చేష్టలను గుర్తు చేసుకున్నారు.అనంతరం వారికి విద్య బుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. వారి ఆశీర్వాదాలు తీసుకున్నారు.



పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్ధారం జడ్పీఎస్ఎస్ పాఠశాలలో ఆదివారం 2006 2007 బ్యాచ్ కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం ను ఘనంగా జరుపుకున్నారు చిన్ననాటి స్నేహితులు కలుసుకొని అలాయ్ బలై తీసుకొని వారి తీపి జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ కేరింతలు కొట్టారు అనంతరం ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించారు ఈ కార్యక్రమం లో గురువులు. కిరణ్మయి. సురేష్. శ్రీధరబాబు. రమ్మనోహర్. కష్ణమూర్తి. పూర్వ విద్యార్థులు.. విక్రమ్. అబిలాష్. రాజు. కబీర్. దేవేందర్. సురేష్. రాజేశ్వర్రావు. రాజేష్. స్వామి. రాజు. అస్లాం. అనూష. వసంత. ఉమా. స్పందన. భవాని. సరిత. రజని. కోమల. కవిత. నాగరాణి. రమ్యవేణి పాల్గొన్నారు.

బీఎస్పీకి అట్టె రమేష్ రాజీనామా

నవతెలంగాణ-మల్హర్‌రావు

బిఎస్పీ పార్టీ మంథని నియోజకవర్గ ఇంచార్జీ అట్టె రమేష్ ముదిరాజ్. నియోజకవర్గ అధ్యక్షులు రామిల్ల రాకేష్, జిల్లా కోశాధికారి కందుగుల రాజన్న,మండల అధ్యక్షుడు గుగ్గిళ్ల రాజు కుమార్ తో పాటు మహేష్, మవులానా, మహేష్, నర్సయ్య అఖిల్ ,మంచినీళ్ల శ్రీకాంత్, మహేష్ తదితరులు బహుజన సమాజ్ వాదీ పార్టీకి,సభ్యత్వానికి రాజీనామా చేసినట్లుగా సోమవారం ప్రకటించారు. తమ భవిష్యత్ కార్యాచరణ త్వరలో ప్రకటించునట్లుగా పేర్కొన్నారు.

పంట చేతికి వచ్చే...

కొనుగోలు కేంద్రం ప్రారంభం కాకపాయే

వరి ధాన్యం వద్ద కాపలాకాస్తున్న రైతులు - పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-శాయంపేట

ఆరుగాలం శ్రమించి పంట పండించడం ఓకే ఎత్తయితే, పండించిన పంటను విక్రయించడం అన్నదాతలకు మరొక ఎత్తు అవుతుంది. ఈ ఏడాది రబీ సీజన్లో సాగునీరు అందకపోవడం, బావులలో భూగర్భ జలాలు అడుగంటి పోవడం, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందకపోవడంతో పంట దిగుబడి తగ్గింది. పంట చేతికి వచ్చి వారం రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో పంట క్షేత్రాలలో వరి ధాన్యాన్ని ఆరబెట్టుకుంటూ, అడవి పందుల బెడద నుండి చేతికి వచ్చిన పంటను కాపాడుకుంటూ ఎప్పుడు కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారా అని రైతులు వేయి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో రబీ సీజన్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో మైలారం, తహరాపూర్, నేరేడుపల్లి, కాట్రపల్లి గ్రామాలలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఒడిసిఎమ్మెస్ ఆధ్వర్యంలో గట్లకానిపర్తి, జోగంపల్లి, కొప్పుల, సూర్యనాయక్ తండ, ప్రగతిసింగారం గ్రామాలలో ఏర్పాటు చేశారు. ఐకెపి ఆధ్వర్యంలో పెద్దకొడపాక, పత్తిపాక గ్రామాలలో మాత్రమే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించకపోవడంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సాగునీరు అందక పంట దిగుబడి తగ్గిందని, ఈ ఏడాది అధిక ఉష్ణోగ్రతలతో ధాన్యం తేమ 14 శాతం లోపే ఉంటుందని, పంటను పంట క్షేత్రాలలో నిలువ చేసుకొని కాపాడుకుంటున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేవుని చెరువు కింద



రబీ సీజన్లో పంట సాగు చేయగా కూరాకుల సారయ్య 80 బస్తాల ధాన్యం రాగా, రాజు 40 బస్తాలు, సాంబలక్ష్మి 50, సాంబయ్య 20 తో పాటు మరికొంతమంది రైతులు పంటలు కోసి ధాన్యాన్ని కల్లాలలో ఆరబెట్టుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శాయంపేటలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి తమ కష్టాలు తొలగించాలని రైతులు వేడుకుంటున్నారు.

రివ్యూ సమావేశంలో ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లిన ఎంపిటిసి

శాయంపేట ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో ఈ నెల 3న జరిగిన రివ్యూ సమావేశంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనుగోలు కేంద్రాలపై సమీక్షించి ఒక గ్రామంలో ఒకే కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. సమావేశానికి కోఆపరేటివ్ అధికారులు ఎందుకు రాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. శాయంపేట ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్ శాయంపేట కొనుగోలు కేంద్రం నిర్వాహకులను ఎప్పుడు ప్రకటిస్తారని ఎమ్మెల్యే జి ఎస్ ఆర్ సమక్షంలో ఏపీఎం శ్రీధర్ రెడ్డిని ప్రశ్నించారు. దానిపై స్పందించిన ఏపీఎం జాబితా పంపించామని, డిసిఓ నుండి అనుమతి రాగానే మరో రెండు రోజుల్లో కేంద్రం ప్రారంభిస్తామని తెలిపారు.

వారం రోజులుగా నిరీక్షణ : కూరాకుల రాజు,(రైతు, శాయంపేట)

తనకున్న రెండు ఎకరాలలో వరి పంట సాగు చేయగా, దేవుని చెరువు ఎండిపోవడం, ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు రాకపోవడం, బావిలో భూగర్భ జలాలు అడుగంటి పోవడం, అడవి పందుల బెడదతో 40 బస్తాల ధాన్యం దిగుబడి వచ్చింది. పంట కోసి 10 రోజులు కాగా, తేమ కోసం పంట క్షేత్రంలో ఆరబెట్టగా అధిక ఉష్ణోగ్రతలతో తేమ లేకుండా పోయింది. వారం రోజుల నుండి కొనుగోలు కేంద్రాలు ఎప్పుడు ప్రారంభిస్తారా అని ఎదురుచూస్తున్నా. కొనుగోలు కేంద్రం ప్రారంభించి గన్ని సంచులు సరఫరా చేస్తే ధాన్యాన్ని ఎత్తి కేంద్రానికి తరలించే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతుల కష్టాలు తొలగించాలి.

రైతుల కష్టాలు తొలగించాలి : మేకల సాంబలక్ష్మి (మహిళా రైతు, శాయంపేట)



తనకున్న ఎకరం ఎకరంన్నర భూమిలో వరి పంట సాగు చేయగా 50 వేల పెట్టుబడి కాగా, 50 బస్తాల ధాన్యం దిగుబడి అయింది. పంట కోసి వారం రోజులు గడుస్తున్న అధికారులు కొనుగోలు కేంద్రం ప్రారంభించలేదు. పంటను కాపాడుకోవడానికి కల్లాల వద్ద నిరీక్షించాల్సి వస్తుంది. ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు స్పందించి అధికారులతో మాట్లాడి కొనుగోలు కేంద్రం ప్రారంభించి రైతుల కష్టాలు తొలగించాలి.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
సోమవారం | మే 6, 2024 | www.navatelangana.com

ఈవీఎంల రెండో రాండమైజేషన్ పూర్తి

వరంగల్ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ పి. ప్రావీణ్య

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని రెండు అసంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎంల రెండో రాండమైజేషన్ పూర్తి చేసినట్లు వరంగల్ రిటర్నింగ్ అధి కారి, కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హలులో సాధా రణ ఎన్నిల పరిశీలకులు బండారి స్వాగత్ రణ్వీర్ చంద్ సమక్షంలో వివిధ పొలిటికల్ పార్టీల ఆధ్వ ర్యంలో వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరి ధిలోని మిగిలిన రెండు అసెంబ్లీ సెగ్మెంట్ల ఈవీఎం ల రెండవ రాండమైజేషన్ పూర్తి చేశారు.ఈ సంద ర్భంగా రిటర్నింగ్ అధికారి ప్రావీణ్య మాట్లాడుతూ వరంగల్ పార్లమెంట్ నియోజక వర్గ పరిధిలోని వరంగల్ పశ్చిమ, అసంబ్లీ సెగ్మెంట్ లో గల 244 పోలింగ్ బూత్ లకు 956 బ్యాలెట్ యూనిట్లు, 305 కంట్రోల్ యూనిట్లు, 357 వివి ప్యాట్ లను, పరకాల లోని 239 పోలింగ్ బూత్ లకు 936 బ్యాలెట్ యూనిట్లు, 298 కంట్రోల్ యూనిట్లు, 351 వీవీ ప్యాట్ లను, బియు లు, సియు లు 125 శాతం, వీవీ ప్యాట్లు 140 శాతం ఆన్లైన్ ద్వారా కేటాయించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ఓ శ్రీనివాస్, ఆర్డీఓలు సిదం దత్తు, వెంకన్న, కలెక్టరేట్ ఏవో శ్రీకాంత్, పర్యవేక్షకులు విశ్వ నారా యణ, రాజకీయ పార్టీల ప్రతినిధులు ఈవీ శ్రీని వాస్, అమరెందర్ రెడ్డి, తదితరులు పాల్గొ న్నారు.



పిడుగుపాటుతో ఇద్దరికి అస్వస్థత

నవతెలంగాణ-వేలేరు

మండలంలోని కమ్మరపేట గ్రామ సమీపంలో బండ పని చేసుకునే కూలీలపై ఆదివారం పిడుగు పడడంతో ఇద్దరు కూలీలు తీవ్ర అస్వస్థతకు గురి కావడంతో తోటి కూలీలు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించిన సంగటన అదివారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు, తోటి కూలీలు తెలిపిన వివరాల ప్రకారం.. కమ్మరిపేట గ్రామ సమీపంలోని బోడబండ గుట్ట వద్ద బండ కొట్టుకునే వడ్డెర కూలీలపై ఆదివారం సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన అకాల వర్షానికి పిడుగు పడి నస్కల్ గ్రామానికి చెందిన ముద్దంగుల పుష్ప (30) ధర్మసాగర్ గ్రామానికి చెందిన పల్లపు జంపయ్య 50 తీవ్ర అస్వస్థత గురికాగా తోటి కూలీలు స్థానికులు చికిత్స కోసం ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో గ్రామ కార్యదర్శి మతి

నవతెలంగాణ-ధర్మసాగర్



రోడ్డు ప్రమాదంలో ధర్మసాగర్ గ్రామపంచాయతీ సెక్రెటరీ నాగపురి మహేశ్వర్ మతి చెందిన ఘటన ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలోని ఓ గహప్రవేశ కార్యక్రమానికి హాజరై తిరిగి తన గోపాలపురంలోని తన ఇంటికి వెళు తున్న క్రమంలో మార్గ మధ్యలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మతి చెందారని తెలిపారు.



మాజీ ఎమ్మెల్యే గండ్ర హాయంలోనే అబివృద్ధి

మాజీ సర్పంచ్ ప్రసాద్

నవతెలంగాణ-శాయంపేట

భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి హయాంలోనే శాయంపేట మండలం అన్ని రంగాలలో అభివద్ధి చెందిందని మాజీ సర్పంచ్ అరికిళ్ల ప్రసాద్ అన్నారు. శాయంపేట గ్రామంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జన్మదిన వేడుకలను ఎంపిటిసి గడిపే విజయ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ధైనంపల్లి కరన్ బాబు, కొమ్ముల సంతోష్, బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ, సోషల్ మీడియా కన్వీనర్ ధైనంపల్లి సుమన్, యూత్ అధ్యక్షులు పెండేల కిరణ్, బిల్లా శ్రీను, ఐలయ్య పాల్గొన్నారు.

కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించాలి

ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



కడియం కావ్య ని కాజీపేట ప్రజలు భారీ మెజార్టీతో గెలిపించాలి అని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కోరారు.కాజీపేటను నిర్లక్ష్యం చేసిన బిఆర్ఎస్ బిజెపి లను బొంద పెట్టాలి అని కాజీపేట కార్నర్ మీటింగ్ లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాజీపేట మండల పరిధిలోని 61,62,63,47 డివిజన్ల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కాజీపేట జంక్షన్ లో ఆదివారం ఏర్పాటు చేసిన స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట అభివద్ధి విషయంలో గత ప్రభుత్వాలు చిన్న చూపు చూసాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం కాజీపేట అభివద్ధి విషయంలో ఎక్కడ రాజీ పడకుండా కషి చేస్తుందని అతి త్వరలో కాజీపేటలో బస్టాండ్ ఏర్పాటు కాబోతుంది అని అన్నారు

అలాగేఫాతిమా నగర్ ఫ్లైఓవర్ బ్రిడ్జిని తొందరలో పూర్తి చేస్తాం అని బోడగుట్ట ప్రజలకు రైల్వే పరమైన సమస్యలను తొలగించి శాశ్వత సౌకర్యాలను మెరుగుపరుస్తామన్నారు.తాను మొన్న జరిగిన అసెంబ్లీ ఎలక్షన్లో గెలిచిన వెంటనే

కాజీపేట చౌరస్తా నుండి సోమిడికి వెళ్లే రహదారి కి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించానని సెంటర్ లైటింగ్ తో రోడ్డు వేస్తున్నట్లు తెలియజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాజీపేటకు ప్రత్యేక స్థానం ఉందని ఆరు నెలల్లో కాజీపేట రూపురేఖలు మారబోతున్నాయని కాజీపేట సమస్యల శాశ్వత పరిష్కారం దిశగా కషి చేస్తున్నాం అని తెలిపారు. వరంగల్ ట్రై సిటీస్ లోని ఎమ్మెల్యేలము అంతా కలసి సమిష్టిగా మాస్టర్ ప్లాన్ అమలు చేసి హైదరాబాద్ తరహాలో అభివద్ధి చేసి చూపిస్తాం అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వరంగల్ నగర అభివద్ధిపై ప్రత్యేక దష్టి పెట్టారని గత ప్రభుత్వాలు 10ఏళ్లలో చేయలేని పనులు నాలుగు నెలల్లో చేసాం అన్నారు.రాష్ట్ర విభజన చట్టంలో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీని పట్టించుకోని బిఆర్ఎస్ బిజెపిలను బొంద పెట్టాలి అని బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్ భూ కబ్జాల బాగోతం తెలియంది కాదన్నారు. అందుకే ఉన్నత విద్యావంతురాలు అయిన డాక్టర్ కడియం కావ్య ని గెలిపించుకోవాలి అని మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అని కోరారు. అనంతరం వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ 35ఏళ్ల తర్వాత మహిళకు అవకాశం వచ్చింది అని వరంగల్ నగర అభివద్దే లక్ష్యంగా పని చేస్తాను అని

కాజీపేట రైల్వే డివిజన్, రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు కషి చేస్తానన్నారు. బీజేపీ గత పది సంవత్సరాల కాలంలో వరంగల్ కు ఎం చేసిందని ఏం మొహం పెట్టుకొని ఓటు అడుగుతున్నారు అని ప్రశ్నించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, ఎలకంటి రాములు, జిల్లా అధికార ప్రతినిధి మహమ్మద్ అంకుస్, మాజీ కార్పొరేటర్లు రావుల సదానందం, గొట్టిముక్కుల రమణారెడ్డి, గుంటి కుమారస్వామి, సుంచు అశోక్, గోల్కొండ రాంబాబు, డివిజన్ అధ్యక్షులు షేక్ అస్గర్, కార్యకర్తలు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



వృయోవద్ధుల హోం ఓటింగ్ పూర్తి

నవతెలంగాణ-శాయంపేట

ఈ నెల 13న జరుగనున్న పార్లమెంటు ఎన్నికలలో మంచంపై లేవలేని, నడవలేని స్థితిలో ఉన్న వయోవద్ధుల ఓటర్లను ఎన్నికల అధికారులు ఆదివారం వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు హక్కు వినియోగించేలా చేసి రహస్య పద్ధతిలో ఓట్లను బ్యాలెట్ బాక్సలలో సేకరించారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసినట్లు తెలిపారు. మండలంలోని కొప్పుల గ్రామంలోని పోలింగ్ స్టేషన్ 272 లో రెండు ఓట్లను, 279 లో ఒక ఓటును ఎన్నికల ప్రొసీడింగ్ ఆఫీసర్, అసిస్టెంట్ ప్రొసీడింగ్ ఆఫీసర్లు, ఎస్సై ప్రమోద్ కుమార్, రూట్ ఆఫీసర్ల సమక్షంలో వీడియో కవరేజ్లో వద్ధుల నుండి ఓట్లను బ్యాలెట్ బాక్స లలో సేకరించారు. ఈ బ్యాలెట్ బాక్సను భూపాలపల్లి స్ట్రాంగ్ రూమ్లో భద్రపరచనున్నట్లు అధికారులు తెలిపారు.



వినోద్‌కుమార్‌ను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ-కమలాపూర్

బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వినోద్ కుమార్‌ను గెలిపించాలని కోరుతూ గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల కేంద్రంలో 266,267 పోలింగ్ బూత్ లలో బిఆర్ఎస్ పార్టీ ఎంపి అభ్యర్థి బోయినపల్లి వినోద్ కుమార్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఎంపీటీసీ మాట్ల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలనలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన బిఆర్ఎస్ పార్టీని ప్రజలు బలపరచాలని కోరారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుల్ల శ్రీనివాస్, మాట్ల శ్రీధర్, ఓస్కుల శంకర్, మాట్లా రాజు, పుల్ల మహేష్, పుల్ల కన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.